వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 2, జనవరి,2023 16 పేజీలు


## కమీషనర్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



వరంగల్ పోలీస్ కమీషనర్ ఏ.వి.రంగనాథ్ 16లో..



16 లో..

## సహకార బ్యాంకు ఉద్యోగులకు.. భద్రత

చైర్మన్ల వేతనాలు పెంపు

దశాబ్దాల కల... నెరవేరిన వేళ

సహకార ఉద్యోగులకు తీపి కబురు

జీతాల పెంపుతో చైర్మన్ల హర్షం

ప్రభాతవార్త ప్రతినిధి,వరంగల్:

దశాబ్దాల తరబడి తక్కువ జీతంతో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, హెచ్ఆర్ పాలసీ, చైర్మన్లకు వేతనాలను పెంచుతూ ప్రభు త్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. జనవరి 1 నుండి ఈ వేతనాలు అమలులోకి వచ్చాయి. 2009కు పూర్వం ఉత్తర్వులు 151 ప్రకారం ఉమ్మడి జిల్లాలో సీనియర్ సీఈవోలు, తరువాత నియమితులైన వారిలో పిఎసిఎస్‌లో సీఈవో లు, క్లర్కులు, స్టాఫ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్నారు.



దేశంలో ఎక్కడా లేని విధంగా ఉద్యోగ భద్రత కల్పించింది ప్రభుత్వం. 2009 నుండి 2019 మార్చి 30 వరకు నియమితులైన వారికి ఈ ప్రయోజనాలు అందేలా జీవో నెంబర్ 44 ఇచ్చింది. స్థానిక అవసరాల దృష్ట్యా గత పాలక వర్గాలు సిబ్బందిని నియమించుకున్నాయి. వారంతా స్టాఫ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్నారు. ఇలా సుమారు 90 శాతం మంది ఆయా సంఘాల్లో ఉన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో వీరంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## 1001 వడ్లతో వెయ్యి కష్టాలు



### కలెక్టర్ చొరవతో మిల్లర్ల కొనుగోళ్లు

### 1001 సాగు వద్దంటున్న అధికారులు

ములుగు, ప్రభాతవార్త :

1001 వడ్లతో అటు రైతులు ఇటు రైస్ మిల్లర్లు నానా అవస్థలు పడుతున్నారు. గత సంవత్సరం నుండి అధికారులు, రైస్ మిల్లర్లు 1001 వడ్లను సాగుచేయవద్దని అంటున్నప్పటికీ కొంత మంది రైతులు తిరిగి సాగుచేయడంతో మళ్ళీ కష్టాలు మొదలైనాయి. ఈ వడ్లు ప్రధానంగా కుటింగ్ ఎక్కువై నూకలు రావడం, బియ్యం గింజ చిరర్లో మరక రావడం ఎఫ్‌సిఐ వారు బియ్యం తీసుకోవడంలో కొరివిలు పెట్టడం, ఓ దశలో తీసుకోకపోవడంతో మిల్లర్లు నష్టపోయారు. దీనిని దృష్టిలో ఉంచుకొని గత సంవత్సరం రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో 1001 వడ్లను సాగు చేయవ్వద్దని ప్రచారం చేసి రైతులకు అవగాహన కల్పించారు. ప్రచార నిమిత్తం కరపత్రాలు తీయడం, మిల్లుల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేయడం జరిగింది.

2లో..

## పత్తిధర పతనం

ఆందోళనలో రైతులు ఇళ్లలోనే నిల్వ

### క్వింటా పత్తికి రూ. 10 వేలు ఇవ్వాలంటున్న రైతన్న

ప్రభాతవార్త ప్రతినిధి,నర్సంపేట:

ఎండనకా, వాననకా ఆరుగాలం కష్టించి రైతులు పత్తి సాగు చేశారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టారు. ప్రతికూల పరిస్థితులను అధిగమించి ఆశించిన దిగుబడి సాధించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. అదునులో పత్తి సాగు చేశారు. ముందుగా పరిస్థితులు అనుకూలంగా ఉండడంతో ఆశించిన దిగుబడి రావడంతో పాటు మంచి ధర పలుకుతుందని ఆశించారు. అధిక వర్షాలకు పత్తి దిగుబడి తగ్గి ప్రస్తుతం ధర కూడా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

16లో...



## రాయపర్తి మండల అభివృద్ధికి 479 కోట్ల నిధులు



16లో..

రాయపర్తి, జనవరి 1, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి సహకారంతో రాయపర్తి మండలానికి వివిధ పథకాల కింద అత్యధికంగా 497 కోట్ల నిధులు ఖర్చు చేయడం జరిగిందని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. ఆదివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణంలో నూతన సంవత్సరం సందర్భంగా సీఎం రిలీఫ్‌ఫండ్ నుండి మంజూరు అయిన సీఎంఆర్ఎస్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేసి, నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# వైభవంగా లక్ష పుష్పార్చన

**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి, జ్ఞాన సరస్వతీ మాత దేవాలయంలో సామూహిక లక్ష పుష్పార్చన శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు పాలెపు రాముశర్మ ఆధ్వర్యంలో ఆలయంలోని అయ్యప్ప స్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు,







పంచామృతాభిషేకాలు చేపట్టారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వేద మంత్రోత్సరణల మధ్య స్వామి ఉత్సవ మూర్తికి లక్ష పుష్పార్చనను ఘనంగా చేపట్టారు. ఈ మేరకు రంగు రంగు పూలతో ఆలయాన్ని అలంకరించారు. ఈ మేరకు కోరుట్ల ఆర్డీవో టి.వినోద్‌కుమార్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణ, అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్‌లతో పాటూ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# 1001 వడ్లతో వెయ్యి కష్టాలు

(మొదటి పేజీ తరువాయి..)



దీనితో ములుగు జిల్లాలో దాదాపుగా 80 శాతం వరకు సాగుచేయలేదు. అయితే కొంత మంది రైతులు మాత్రం అధిక దిగుబడి వస్తుందనే అత్యాశతో సాగుచేయడంతో మిల్లర్లు కొనుగోలు చేయడం లేదు. ఈ క్రమంలో 1001 వడ్ల విషయం ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య దృష్టికి రావడంతో ఆయన మిల్లర్లను, వ్యాపారులను ఈ సారి కొనుగోలు చేసి ఖచ్చితంగా వచ్చే ఏడాది సాగు చేయవద్దని ఖరాఖండిగా సూచించడనడంతో కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఇప్పటికైనా రైతులు 1001 వడ్లు సాగు చేయకుండా సంబంధిత అధికారులు సూచించిన వరి వంగడాలను సాగు చేస్తే ఎవరికి ఇబ్బంది కలుగదనేది పలువురి అభిప్రాయం.

# రాజ్‌భవన్‌లో సిరిసిల్ల పట్టు చీరల ప్రదర్శన

**- నేత కళాకారుడు హరిప్రసాద్ కళా నైపుణ్యానికి గవర్నర్ అభినందన**

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** రాజ్‌భవన్‌లో సిరిసిల్ల నేత కళాకారుడి అద్భుత కళా నైపుణ్యం చూసి రాష్ట్ర గవర్నర్ తమిళ్‌సై అభినందనలు తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం రాజ్‌భవన్‌లో సిరిసిల్ల నేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ నేసిన పట్టు చీరల ప్రదర్శన కార్యక్రమం జరిగింది. నేసిన ఉత్పత్తులతో హైదరాబాద్ రాజ్‌భవన్‌కు రావాల్సిందిగా హరిప్రసాద్‌కు రాజ్‌భవన్ నుంచి ఆహ్వానం అందింది. దీంతో తాను నేసిన పట్టు చీరలను తీసుకువెళ్లి ప్రదర్శించారు. పట్టు చీరలను చూసిన గవర్నర్ తమిళ్‌సై సంతోషంగా ఉందని తెలిపారు. ప్రధానమంత్రి మోడి, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, అగ్గిపెట్టెలో ఇమిడే చీర, జి 20 లోగో, పట్టుచీరలను గవర్నర్‌కు హరిప్రసాద్ చూపించారు. అందంగా తీర్చిదిద్దిన ఉత్పత్తులను చూసి గవర్నర్ హరిప్రసాద్‌ను అభినందించారు.



## నేడు కొండగట్టులో భక్తులకు ఉత్తర ద్వార దర్శనం



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో వైకుంఠ ఉత్తర ద్వారా దర్శనం కల్పిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు ఉదయం 5.30 నుండి ఉత్తర ద్వారా దర్శనానికి భక్తులకు తగిన ఏర్పాట్లును చేసినట్లు ఆయన తెలిపారు.

# కొండగట్టు అంజనేయ స్వామిని దర్శించుకున్న రవీందర్ సింగ్

**కరీంనగర్ భగత్‌నగర్,ప్రభాతవార్త:** రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులై పదవీ భాధ్యతలు స్వీకరించిన అనంతరం,నూతన



సంవత్సరం సందర్భంగా ఆదివారం కొండగట్టు అంజనేయ స్వామినీ దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకోవడం జరిగిందని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు.ఈ సందర్భంగా రవీందర్ సింగ్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని దేవున్ని కోరినట్లు తెలిపారు.నూతన సంవత్సర కొత్త ఆలోచనలతో ప్రతి ఒక్కరి జీవితాలలో అంజనేయస్వామి వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.బిఆర్ఎస్ పార్టీ జాతీయ స్థాయిలో మంచి ఫలితాలు రావాలని ఈ దేశానికి కేసిఆర్ నాయకత్వం అవసరం ఉందని అన్నారు.కేసిఆర్ ద్వారానే దేశ రైతాంగం సగౌరవంగా ముందుకు పోవాలని కోరుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్,దండబోయిన రాము,కొత్తకొండ శ్రావణ్ పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి



**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు సమాజంలో ప్రేమ,అప్యాయతను పంచాలని,ఉత్తమంగా జీవితాన్ని గడపాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ అన్నారు.ఆదివారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి,అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2022 సంవత్సరంలో చాలా నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయని,చాలా అభివృద్ధి జరిగిందని తెలిపారు.2023లో ప్రతి ఒక్కరు సమాజంలో కొత్త ఆలోచనలతో,అభివృద్ధికి సహాకరించాలని కోరారు.నేడు కరీంనగర్ జిల్లా,ఇతర జిల్లాలకు ధీటుగా అభివృద్ధిలో ముందంజలో ఉందని,అందుకు ప్రతి ఒక్కరి సహాకారమే అని చెప్పారు.ఏర్పరచుకున్న లక్ష్యలను సాధించి ఉత్తమంగా ఉండాలని కోరారు.నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు మరింత రెట్టింపు ఉత్సహాంతో ముందుకు పయనించాలని,అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు.అల్ఫోర్స్ విద్యా సంస్థల అధేనేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు విద్యరంగ అభివృద్ధికై చాలా కృషి చేస్తున్నారని కలెక్టర్ అన్నారు.విద్యార్థులకు ఉత్తమంగా తీర్చిదిద్దడంలో ముందజలో ఉండటం చాలా గొప్ప విషయమని,జిల్లాకే గర్వకారణమని కొనియాడారు.అన్ని రంగాల వారికి ప్రాధాన్యతనిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పడంలో ఎటువంటి సందేహాం లేదని తెలిపారు.అల్ఫోర్స్ విద్యా సంస్థలు,మరింత ఉన్నత శిఖరాలకు అధిపూరించాలని అభినందనలు తెలిపారు.అనంతరం డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాను ప్రగతిపథంలో పయనింపచేస్తూన్న,కలెక్టర్‌కు ప్రత్యేక అభినంద నలు తెలిపారు.పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంలో ప్రధాన భూమిక పోషిస్తూ రాష్ట్ర స్థాయిలో ఖ్యాతిగడిస్తూన్న కలెక్టర్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా ప్రజలకు ఎటువంటి లోటు లేకుండా పలు వసతులు కల్పిస్తూ క్రీడా రంగానికి ప్రోత్సాహం అందిస్తూ,ప్రత్యేకంఆ ఉపాధి అవకాశాలను మెరుగుపరస్తూన్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో విద్య సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

# వరి నాట్లు షురూ.. వలస కూలీల జోరు

**- మండలానికి వచ్చిన వలస కూలీలు**

**- వరి నాట్లు వేయడానికి బీహారు, ఉత్తరప్రదేశ్ కూలీలు**

**- ఆసక్తి చూపుతున్న రైతులు**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** వరి నాట్లు ప్రారంభం కావడంతోనే వలస కూలీల జోరు పెరిగింది. మహిళ కూలీల కొరత తీవ్రంగా ఉండడంతో వలస కూలీలతో వరి నాట్లు వేసేందుకు రైతులు మొగ్గుచూపుతున్నారు. తక్కువ సమయంలో పనులు పూర్తి చేయడంతో పాటు టైం,కూలీ తక్కువగా ఉండడంతో రైతులు వలస కూలీలతో వరి నాట్లు వేయిస్తున్నారు. కోనరావుపేట మండలంలో వారం రోజులుగా వరి నాట్లు ప్రారంభం కావడంతో బీహర్,ఉత్తర ప్రదేశ్‌కు చెందిన కూలీలు వరి నాట్లు వేస్తున్నారు.పొలంలో నాట్లు వేసేందుకు రైతుతో ఒప్పందం చేసుకోని గుత్తకు నాట్లు వేస్తున్నారు. యాసంగి సీజన్ ప్రారంభం కావడంతోనే మండలానికి వచ్చిన వలస కూలీలు పరిచయం ఉన్న రైతులతో చుట్టూ పక్కల ఉన్న రైతులకు వరి నాటు వేస్తున్నారు. మండలంలోని యాసంగిలో అధికంగా సాగు చేసే గ్రామాల్లో ఎక్కువగా వలస కూలీలతోనే రైతులు నాట్లు వేయిస్తున్నారు. వట్టిమల్ల, గొల్లపల్లి, గిరిజన తండాలు, నిమ్మపల్లి, బావుసాయిపేట, కొండాపూర్,వెంకట్రావుపేట,నిజామాబాద్, మామిడిపల్లి, కనగర్తి, ధర్మారం గ్రామాల్లో అధికంగా వరి పంటలు సాగు చేస్తారు. దీంతో వరి నాట్లు వేసేందుకు మహిళ కూలీల కొరత తీవ్రంగా ఉండడంతో, వలస కూలీలను తెప్పించుకోని రైతులు పనులు చేయిస్తున్నారు. వలస వచ్చిన కూలీలు వరి నాట్లు వేసేందుకు ఒక బ్యాచ్‌లో 15 నుంచి 20 మంది వరకు ఉంటారు. ఎకరాకు నాట్లు వేసేందుకు రూ.3



వేల నుంచి రూ.4 వేలు కూలీలు తీసుకుంటున్నారు. ఎకరాకు మహిళ కూలీలతో వరి నాట్లు వేసేందుకు దాదాపుగా 10 నుంచి 12 మంది వేసే వరి నాట్లు, వలస మగ కూలీలు ఐదుగురు నాట్లు వేస్తున్నారు. వీరు ప్రతి రోజు 5 ఎకరాల వరకు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం వరకు వేసి వెళ్లిపోతున్నారు. దీంతో తక్కవ సమయంలో వెంటనే వరి నాట్లు పూర్తి కావడంతో రైతుకు సమయం కలిసి వస్తుంది. ఖరీఫ్,యాసంగి సీజన్‌లలో మహిళ కూలీలు కొరత ఉండడంతో ఈ వలస కూలీలను నమ్ముకోని వరి పంటను సాగు చేస్తున్నారు. ఏదిఏమైనా రైతులు మాత్రం వలస కూలీలను నమ్ముకొని పంటల సాగు చేస్తున్నారు.

# కాంగ్రెస్ ఫ్లెక్సీలు చింపిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## - పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్

**నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త**

క్రిస్మస్, 2023 జనవరి 1 సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని సీఎస్ఐ చర్చి పక్కన మహాత్మగాంధీ విగ్రహం వద్ద పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలను నిన్నటి రోజు రాత్రి చించివేసిన వారిని సిసిపుటేట్‌ల ద్వారా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని నర్సంపేట పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ మున్సిపాలిటి ఫ్లోర్



లీడర్ వేముల సాంబయ్యగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు ప్రభుత్వంపై విరక్తి చెందారని ఓటమి తప్పదనే అక్కసుతో అంతర్గతంగా ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై పెరుగుతున్న ఆదరణను జీర్ణించుకోలేని చేతగాని సన్యాసులు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కొంత మంది అధికార పార్టీ నాయకుడి అండదండలతో అమాయకులను పురమాయించి అర్ధరాత్రి వేళ చించారని ఆరోపించారు. పోలీసులు చిత్తశుద్ధితో దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే భౌతిక దాడులు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ములుకల సాంబయ్య, వేముల సారంగంగౌడ్, దండం రతన్‌కుమార్, యూత్ నాయకులు ఉత్తం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

**నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త**

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. డివిజన్‌లోని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి వచ్చి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించగా ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, జడ్పివైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్‌లతో పాటు ఆయా మండలాల మండల పార్టీ అధ్యక్షులు ఎంపిపిలు, జడ్పిటిసిలు, క్లస్టర్ ఇంచార్జిలు ఎమ్మెల్యేలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా స్థానిక ఏసిపి సంపత్‌రావు, సిఐ పులి రమేష్‌గౌడ్, దుగ్గొండి



సిఐ సూర్యప్రసాద్‌లు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎంపిజె క్యాలెండర్ ఆవిష్కరణ

**నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలో మూమెంట్ ఫర్ ఫీస్ అండ్ జస్టిస్(ఎంపిజే) డివిజన్ కార్యాలయంలో 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎంపిజె డివిజన్ అధ్యక్షుడు షేక్ జావిద్ డివిజన్ కమిటీ సభ్యులు క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఎంపిజె ముఖ్య లక్ష్యం ఇండ్లు వృద్ధాశ్రమాల్లో నివసించే వృద్ధులను తరచూ కలుస్తూ వారికి ప్రాతినధ్య, వహించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం రోజు రోజుకి పెరుగుతున్నవ ఇవిధ రకాల మున్సిపాలిటి సమస్యలను పరిశీలించేందుకు ఎంపిక ప్రయత్నిస్తుందని మతాలకు అతీతంగా మహిళలు పని ప్రదేశాల్లో ఇండ్లల్లో సమాజంలో హింసకు వివక్షతకు గౌరవానికి అసభ్య ప్రవర్తనకు గురికాకుండా ఉండేలా ప్రభుత్వం తగిన చర్య



తీసుకోవాలని ఎంపిజే కోరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సిరాజ్ మహమ్మద్, సంగాని మహమ్మద్, అయుం మహ్మద్‌సలీం, మహమ్మద్ రబ్బాని, మహ్మద్ ఆఫీస్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రావిటీ కెనాల్ సమీపంలో రోడ్డు ప్రమాదం

### -ఇద్దరి యువకులకు తీవ్ర



### గాయాలు

**మహదేవపూర్(కాటారం), జనవరి 1, ప్రభాతవార్త**

మహదేవపూర్ మండలంలోని జాతీయ రహదారి కాళేశ్వరం గ్రావిటీ కెనాల్ సమీపంలో రోడ్డు ప్రమాదం ఆదివారం చోటుచేసుకుంది. ఈ సంఘటనలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈసంఘటనలో ఒకరు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. కాగా ఈసంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియరాలేదు.

## ఆనందోత్సహాల నడుమ నూతన సంవత్సర వేడుకలు

### -ఇండ్ల ముందర ఆకట్టుకున్న రంగవల్లులు

**మహముత్తారం, జనవరి 1, ప్రభాతవార్త**



మహముత్తారం మండలంలో నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ఆదివారం ఉదయం వేకువ జామునే తమ ఇండ్ల ముందర రంగవల్లులను వివిధ రంగులతో వేసి చూపరులను ఆకట్టుకునే విధంగా చేశారు. అదేవిధంగా యువత, వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు అందరూ నూతన సంవత్సరాన్ని పుంస్కరించుకొని కేక్‌లు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనుకున్న పనులు సక్యంగా జరిగి అందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు.

## డాక్టర్ విశారదన్ పాదయాత్రకు సంఘీభావం

**నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త**

దళిత శక్తి ప్రోగ్రాం ఆధ్వర్యంలో డాక్టర్ విశారదన్ మహారజ్ చేస్తున్న పదివేల కిలో మీటర్ల స్వరాజ్య పాదయాత్రకు సంఘీభావంగా నర్సంపేట మండల కేంద్రంలో నీ అంబేద్కర్ సెంటర్ వద్ద సంతకాల సేకరణ చేశారు. కార్యక్రమంలో డీఎస్‌పీ నర్సంపేట మండల అధ్యక్షుడు శివకృష్ణమహ రాజ్, మాదాసి శ్రీనివాస్, బోడ మొగిళి, మాదాసి కొమురయ్య, అలువాల శ్రీనివాస్, బోడ ప్రవీణ్, బరిగెల మోహన్ బాబు, కన్ని పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## బిఆర్ఎస్ ఫ్లెక్సీ చించి వేత

**చెన్నారావుపేట, జనవరి 1, ప్రభాతవార్త**



బిఆర్ఎస్ ఫ్లెక్సీ చించివేతకు గురైన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో నెలకొంది. 2023 నూతన సంవత్సర దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ నాయకులు ప్రధాన రహదారి ఉప్పరపల్లి క్రాస్‌రోడ్డు వద్ద ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. అట్టి ఫ్లెక్సీ శనివారం రాత్రి ఏర్పాటు చేయగా తెల్లవారే సరికి ఫ్లెక్సీ క్రింద చినిగిపోయి ఉండటం విస్మయానికి గురిచేస్తుంది. ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ చినగడం పట్ల ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీలోనే అంతర్గత విభేదాల మూలంగానే ఇలా జరిగి ఉండవచ్చు అంటున్నారు. ఒకరి పార్టీ ఫ్లెక్సీని మరొకరు చించుకోవాల్సింది పోయి ఒకే పార్టీలోని వారే చించివేయడం పట్ల పలు అనుమానాలకు తావిస్తుంది. ఇదే విషయం స్థానిక శాసన సభ్యులు వరకు వెళ్లినట్లు తెలుస్తుంది. కొంత మంది బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు దీనిపై ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

## సాదాసీదాగా నూతన సంవత్సర వేడుకలు

**చెన్నారావుపేట, జనవరి 1, ప్రభాతవార్త**

2023 నూతన సంవత్సర వేడుకలు సాదాసీదాగా కొనసాగాయి. శనివారం సాయంత్రం నుండే యువకులు ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకలకు సిద్ధమయ్యారు. అర్ధరాత్రి 12గంటల వరకు వేచి ఉండి 2022 సంవత్సరానికి వీడ్కోలు పలుకగా నూతన సంవత్సరం 2023ను స్వాగతించారు. యువతీ యువకులతో పాటు విద్యార్థులు 12 దాటగానే కేరింతలు కొడుతూ ఉత్సాహంగా చిందులు వేశారు. తెల్లవారగానే ఒకరికొకరు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుసుకున్నారు. పోలీస్టేషన్‌లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్యగోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో ఎస్ఎస్ తోట మహేందర్‌కు బోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట బ్లాక్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు అమీరోద్దిన్ తదితరులు ఉన్నారు. అలాగే బోడ మాణిక్యతండా గ్రామ సర్పంచ్ బోడ ఆనంద్‌తో పాటు వీరాసింగ్ ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిసి స్వీట్లు పంపిణి చేశారు.

### సిద్దార్థ గురుకులంలో....

స్థానిక సిద్దార్థ గురుకుల విద్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ కందిగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కర్ణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు భద్రు, రమేష్, కృష్ణమోహన్ తదితరులు ఉన్నారు.

## బాదిత కుటుంబాలకు చెక్కుల పంపిణి




**చెన్నారావుపేట, జనవరి 1, ప్రభాతవార్త**

మండలంలోని వివిధ గ్రామాల్లో బాదిత కుటుంబాలకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదివారం చెక్కులు పంపిణి చేశారు. మండలంలోని ఎలగందుల లక్ష్మి జరుపుల సీతమ్మలు అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందుల్లో ఉండిపోయారు. వీరు ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద దరఖాస్తు చేసుకోగా వారిపేరా మంజూరైన రూపాయలు 30వేలు, 60వేల చెక్కులను పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కుండె మల్లయ్య, జిల్లా కోఆప్షన్ ఎండి.రఫి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు విజేందర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కందగట్ల సాంబయ్య, కంకల మల్లయ్య, కుసుమ నరేందర్, భూక్య లింగం, మాదారపు శ్రీనివాస్, లాలు తదితరులు ఉన్నారు.

# పరకాల వార్త

## ప్రహరీగోడ నిర్మాణ పనులు ప్రారంభం

రాయపర్తి, జనవరి 1, ప్రభాతవార్త




మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మన ఊరు మన బడి పథకంలో భాగంగా పాఠశాల ప్రహరీ గోడ, నిర్మాణ పనులను ఆదివారం స్థానిక సర్పంచ్ గారే నర్సయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయని అని అన్నారు. పాఠశాలల అభివృద్ధికి వస్తున్న నిధులను సక్రమంగా ఖర్చు చేస్తామని అన్నారు. మన ఊరు మనబడితో ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మారుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గుగులోతు అశోక్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహానగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### వరంగల్ తూర్పు బిజెపి ఎమ్మెల్యే కంటెస్టెంట్ కుసుమ సతీష్ బాబు

వరంగల్ ప్రభాతవార్త జనవరి 1:



వరంగల్ మహానగర ప్రజలకు వరంగల్ తూర్పు బిజెపి ఎమ్మెల్యే కంటెస్టెంట్ కుసుమ సతీష్ బాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2023సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ప్రజల జీవితాల్లో మరింత వెలుగుని నింపాలని అందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో బంగారు తెలంగాణా పరివర్తన చెందాలంటే రానున్న ఎన్నికల్లో బిజెపి అధిష్ఠానంలోకి వచ్చి రాష్ట్ర సుసంపన్నం కావాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంతో బిజెపి ప్రజల మన్నలు పొందాలని మరో సారి రాష్ట్ర జిల్లా నగర ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు

### ఎల్కతుర్తి ఎస్సై ఐ.జె. పరమేష్

ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 1:




ఎల్కతుర్తి మండల కేంద్రలోని ప్రజలకు నూతన సంవత్సరం సందర్భంగా ఎల్కతుర్తి ఎస్సై ఐ.జె.పరమేష్ శుభాకాంక్షలు తెలిజేశారు. గత సంవత్సరం జ్ఞాపకాలను వదిలేసి నూతన సంవత్సరానికి నాంది పలకాలని 2023 సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ప్రజల జీవితాల్లో మరింత వెలుగులు నింపాలని అంద రూ ఆయురారోగ్యలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

## కార్మిక నాయకుడికి పుట్టిన రోజు వేడుకలు

మామునూర్ ప్రభాతవార్త జనవరి 1:



కార్మిక నాయకుడు బిఎస్ఆర్ కెఎస్ హన్మకొండ డివిజన్ అధ్యక్షులు గోల్లెన నరేందర్ యొక్క 45వ పుట్టిన రోజు సందర్భంగా పబ్లిక్ గార్డెన్ కార్మిక సంఘం అధ్యక్షుడు శీలం ఆనందం సమక్షంలో పలువురు కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి.బాబు , పోశాలు, చేరాలు, అక్బర్, భిక్షపతి రాజేందర్, రవీందర్, లక్ష్మణ్ ,రవి, రమేష్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## చర్చిలో నూతన సంవత్సర వేడుకలు

మామునూర్ ప్రభాతవార్త జనవరి 1:




గ్రేటర్ వరంగల్ 43వ మామునూర్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చి నందు నూతన సంవత్సర వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్ పాల్గొని కేక్ కట్ చేసి సంఘ విశ్వాసులకు గ్రామస్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ రెవరెండ్ గంధం జేమ్స్ రాజ్, అధ్యక్షతన పాస్టర్ కళ్యాణ్, చర్చి ప్రెసిడెంట్ అచ్చుకట్ల యేసుపాదం, సెక్రటరీ కలకోట్ల ఏలియా, ట్రెజరర్ సింగరపు బాబు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ఆద్వర్యంలో నవీన్‌రాజ్ జన్మదిన వేడుకలు

మామునూర్ ప్రభాతవార్త జనవరి 1

భవన నిర్మాన కార్మికు నాయకుల ఆద్వర్యంలో బి.ఆర్.ఎస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ పుట్టిన రోజు సంధర్భాన్ని పురష్కరించుకుని



నగరంలో బి.ఎన్.ఆర్.కె.ఎస్ జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్ సమక్షంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా పలువురు కార్మిక నాయకులతో కలిసి మర్యాద పూర్వకంగా శాలువాతో సన్మానించి పూలబోకేను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మల్లం రమేశ్, ధనుంజయ, ఎండి.చోటు. కాశిబుగ్గ హరీష్, బండి సతీష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు అజరా ఆరోగ్య కానుక

పోచమ్మమైదాన్, జనవరి 1, ప్రభాతవార్త

నగర ప్రజల ఆరోగ్యానికి భరోసాగా నూతన సంవత్సరం వేళ అజరాలో పూర్తి బాడీ చెకప్కు ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటించారు. రూ. 17420/-తో మొత్తం బాడీ చెకప్, అజరా హాస్పటల్లో కేవలం రూ. 4999/- గా నిర్వహించబడుతున్నాయన్నారు. నూతన సంవత్సర వేల ములుగు రోడ్డులోని అజరాలో 2023 సంవత్సరంలో జనవరి 2 నుంచి 31వరకు ఈ ప్యాకేజీలు అందుబాటులో ఉంటాయని యాజమాన్యం తెలిపారు. పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పలు రకాల పరీక్షలపై 71% డిస్కౌంట్ కూడా అందిస్తున్నామని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు సమీప జిల్లాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 0870 2959555, 0870 295055, 9391009701లలో సంప్రదించవచ్చని వారు తెలిపారు.

## నగర కమీషనర్, మేయర్‌లకు శుభాకాంక్షలు తెలిపిన సివిల్ కాంట్రాక్టర్స్

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్



నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో నగర కమీషనర్ ప్రావీణ్య మేయర్ గుండు సుధారాణి ఇరువురిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జీడబ్ల్యూఎంసీ సివిల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జన్ను సతీష్, ప్రధాన కార్యదర్శి పూజారి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి శీలం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మిట్టపల్లి రాజేందర్, ఛీఫ్ అడ్వైజర్స్ పబ్బ చంద్రమోహన్, మాటేటి రవీందర్, బండ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సీకేఎం ప్రసూతి ఆస్పత్రిలో పండ్ల పంపిణీ

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

ఆంగ్ల నూతన సంవత్సరం దినోత్సవం పురస్కరించుకొని జాతీయ మానవ హక్కుల, స్త్రీ బాలల సాధికారత సంస్థ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు, వ్యవస్థాపకులు అయిన మహమ్మద్ మోహినుద్దీన్ ఆదేశానుసారం వరంగల్ నగరంలోని సీకేఎం ప్రసూతి ఆస్పత్రిలో బాలింతలకు రాష్ట్ర అధ్యక్షులు ఎండీ పాషా ఆధ్వర్యంలో యువ నాయకుడు వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొరివి రమేష్ పటేల్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్, రాష్ట్ర వైస్ చైర్మన్ కైఫ్ సారథ్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొరవి పరమేష్ మాట్లాడుతూ బాలలు, స్త్రీల వారి హక్కుల పరిరక్షణ కోసం అనుక్షణం మా సంస్థ పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్, శివ, చక్రి, తదితరులు పాల్గొన్నారు.




## అన్నదానం అయ్యప్పస్వామికి ఎంతో ప్రీతికరం: కొత్వాల

పాల్వంచ, జనవరి 1 - ప్రభాతవార్త:

అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం అన్నదాన ప్రభువు అయ్యప్పకు ఎంతో ప్రీతికరమని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ , అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో అన్నదాన సత్రంలో గత రెండు నెలలుగా అయ్యప్పలకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ముగించారు. చివరి రోజు ఆలయ పూజారి బృందావన్ నర్సింహామూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. సుమారు 500 మంది దీక్షాపరులకు నిత్యం రెండు నెలలుగా రుచికరమైన భోజనాన్ని పెట్టారు. ఈ కార్యక్రమంలో కాల్వ భాస్కర్‌రావు, బండెల శ్రీనివాసరావు, పాండురంగాచారి, రెడ్డిశ్ల రాజలింగం, మల్లెల నాగేందర్, కుమార్, రాజు, నాయుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.






# చీఫ్‌విప్‌కు శుభాకాంక్షలు తెలిపిన కూడా చైర్మన్

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
ఆంగ్ల నూతన సంవత్సరం, పుట్టిన రోజును పురస్కరించుకొని ఎమ్మెల్యే ప్రభుత్వచీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ను హన్మకొండ కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందం రాజ్‌యాదవ్‌కు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జన్మదినం సందర్భంగా మిఠాయి తినిపించారు. అదేవిధంగా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యని, వర్దన్నపేట శాసన సభ్యులు బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆరూరి రమేష్, పరకాల, శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ వెంట కిశోర్, నాగరాజు, శంకర్, రాజు తదితరులు ఉన్నారు.

**బాలసదన్‌లో జన్మదిన వేడుకలు....**
విద్య, వైద్య పరంగా మీకు అండగా ఉంటానని కూడా చైర్మన్ సంగారెడ్డి సుందర్‌యాదవ్ బాలసదన్ విద్యార్థులకు భరోసానిచ్చారు. తన జన్మదిన సందర్భంగా సుబేదారిలోని బాలసదన్ భవన్ విద్యార్థులతో కలిసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భోజనం అందించారు. వారికి భోజనం వడ్డించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, సుహాస్, అనిల్, రగు, లక్ష్మణ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# కేయూ సోషల్‌సైన్స్ విభాగాల డీన్‌గా ఆచార్య కె.విజయబాబు



**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 1 ప్రభాతవార్త :**
కాకతీయ విశ్వవిద్యాలయ సోషల్ సైన్స్ విభాగాల డీన్‌గా చరిత్ర విభాగ సీనియర్ ఆచార్యులు ఆచార్య కె.విజయబాబును నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య టి. శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఆచార్య టి.శ్రీనివాస్ పదవీ కాలం పూర్తికావడంతో ఈ ఖాళీ ఏర్పడింది. ఆచార్య విజయబాబు 1992వ సంవత్సరంలో సహాయ ఆచార్యులుగా ప్రవేశించారు. వీరి పర్యవేక్షణలో ఆరుగురు పీహెచ్‌డీ, ఆరుగురు ఎంఫిల్ పట్టాలు పొందారు. 110కిపైగా పరిశోధన పత్రాలను వివిధ జాతీయ అంతర్జాతీయ సెమినార్‌లలో ప్రచురించారు. అమెరికా సంయుక్తరాష్ట్రాలు, దుబాయ్ దేశ్యాలను సందర్శించారు. చరిత్ర విభాగ అధిపతిగా చరిత్ర విభాగ పాఠ్యప్రణాళిక అధ్యక్షులుగా గాంధియన్ స్టడీస్ సంచాలకులుగా వసతిగృహ సంచాలకులుగా యూనివర్శిటీ కళ్యాశాల వైస ప్రిన్సిపాల్‌గా, సుబేదారి పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య విజయబాబును అభినందించారు.

# కలెక్టరేట్‌లో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
2023 నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం కలెక్టరేట్ ఛాంబర్‌లో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్, డైరిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ సుధీర్‌కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో వాసుచంద్ర డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్‌కుమార్‌తో పాటు జిల్లా ఉన్నతాధికారులు, వారి సిబ్బందితో పాటు అనంతరం తెలంగాణ రెవిన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ హనుమకొండ అధ్యక్షులు, తమసీల్దార్ హనుమకొండ గనిపాక రాజ్‌కుమార్, తహసీల్దార్, రెవిన్యూ సిబ్బంది సమక్షంలో, కలెక్టర్, అడీషనల్ కలెక్టర్, ఆర్డీవో హన్మకొండ, పరకాలల చేతుల మీదుగా నూతన సంవత్సర డైరీతో పాటు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.



# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**నల్లబెల్లి, జనవరి 1, ప్రభాతవార్త**
ఆంగ్ల సంవత్సరం నూతన సంవత్సర వేడుకలు మండలంలోని అన్ని గ్రామాల్లో యువత ఘనంగా జరుపుకున్నారు. శనివారం అర్ధ రాత్రి వరకు వేడుకలు జరుపుకోవడంతో పాటు నూతన సంవత్సరానికి స్వాగతం పలికి కేక్ కట్ చేయడంతో పాటు మిఠాయిల పంపిణి కార్యక్రమం చేపట్టారు. టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు పుష్పగుచ్చాన్ని అందించారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించి మిఠాయిలు పంపిణి చేశారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, ఎఐసిసి సభ్యులు దొంతి మాధవ రెడ్డికి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పుష్పగుచ్చం ఇవ్వడంతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేసి సంబరాలు జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో ప్రజలు పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ 2023వ సంవత్సర రంగ వల్లులను వేకువ జామున వారి వాకిల్లలో పరిచారు. మొత్తానికి నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.

# నేడు విద్యుత్ శాఖ సరఫరాలో అంతరాయం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలంలో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ విద్యుత్ వినియోగదారులకు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 33 కేవీలైన్ మరమ్మత్తులలో భాగంగా సోమవారం ఉదయం 9 గంటల నుండి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని వినియోగదారులు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణి చేసిన చీఫ్ విప్



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
అనారోగ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పది మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 13లక్షల విలువైన చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి రాష్ట్రంలోని పేదలకు సంజీవనిగా పనిచేస్తుందని ఈ సందర్భంగా చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి రాష్ట్రంలోని పేదలకు సంజీవనిగా పనిచేస్తుందని ఈ సందర్భంగా చీఫ్‌విఫ్ అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన కొనియాడారు.

## కేయూ వీసీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పలువురు



**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 1 ప్రభాతవార్త :**
నూతన సంవత్సరం సందర్భంగా పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత బోధనా బోధనేతర ఉద్యోగులు వైస్‌చాన్సలర్ ఆచార్యతాటికొండ రమేష్‌ను ఆదివారంకలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు.

## లారీ ఓనర్స్ డైరీ ఆవిష్కరణ



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 1:**
ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మణుగూరు లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ న్యూ ఇయర్ డైరీ ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, లారీ ఓనర్స్ అసోషియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బివి.రవి, సరెడ్డి రాఘవరెడ్డి, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, రామిడి రామిరెడ్డి, ఆర్ వెంకటరెడ్డి, లారీ అసోషియేషన్ నాయకులు సురేందర్‌రెడ్డి, ఎసుబాబు, పి.కనకయ్య, బాల సత్యనారాయణ, రామారావు, రామకృష్ణ, లాలు, రాంరెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే



**నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త**

నియోజకవర్గానికి చెందిన 68 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి మంజూరైన రూ.36 లక్షల విలువైన సీఎంఆర్ఎస్ చెక్కులను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదివారం పంపిణి చేశారు. వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేని ఎంతో మంది నిరుపేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ వరంలా మారింది. ఆరోగ్యశ్రీ పథకం కింద వర్తించని అనేక రోగులకు సీఎం రిలీఫ్‌ఫండ్ అండ్ ఎల్ఓసీ ద్వారా వైద్యం చేయించుకోవచ్చు. తెల్ల రేషన్ కార్డు(లేదా) ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్న పేద వారు సీఎం రిలీఫ్ ఫండ్‌కి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. నేడు నర్సంపేట నియోజకవర్గానికి చెందిన 68 మంది లబ్ధిదారులకు రూ.36 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఎం రిలీఫ్‌ఫండ్ మంజూరు విషయంలో మన నర్సంపేట నియోజకవర్గం 3వ స్థానంలో ఉంది. ఏంచేసిన మనం కేసీఆర్ రుణం తీర్చుకోలేమని వారికి మనం ఎల్లవేళలా కృతజ్ఞతతో ఉందామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, ఎంపిపిలు, జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, ఆర్ఎస్ఎస్ కన్వీనర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, క్లస్టర్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క కార్యకర్త సంక్షేమం కోసం కృషి చేస్తాం

**- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

**నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త**

ప్రమాధవశాత్తు మరణించిన కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవాడానికి బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలోని నర్సంపేట మండలం జీజీఆర్‌పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త తుత్తురు బసవరాజం రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులైన తుత్తురు లచ్చమ్మకి రూ. 2లక్షల విలువైన పార్టీ ప్రమాధబీమా చెక్కును నేడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటాడుతూ బీఆర్ఎస్ అంటే భరోసా, బీఆర్ఎస్ అంటే భద్రత, బిఆర్ఎస్ అంటే సంక్షేమం, బిఆర్ఎస్ అంటు సుస్థిర పాలన, ఈ రోజు నర్సంపేట నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్త, ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు పార్టీద ఆ్వరా రూ.రెండు లక్షల రూపాయల చెక్కుల పంపిణి చేశారు. టిఆర్ఎస్ అధ్యక్షుడు ముఖ్యమంత్రి కేసిఆర్ ముందస్తు చూపుతో కార్యకర్తల కుటుంబాల్లో ఏదైనా జరగరాదని జరిగితే వారి కుటుంబం సంక్షేమంపై ప్రభావం పడోద్దని పార్టీలో సాధారణ సభ్యత్వం అయినా క్రియాశీల సభ్యత్వమైన సభ్యులు ఎవరైనా ప్రమాధవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి రూ. రెండు లక్షల బీమా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎంపిపిలు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సర వేడుకల్లో పడిపూజ మహోత్సవం



**నర్సంపేట, జనవరి 1, ప్రభాతవార్త**

పట్టణంలో శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా వ్యవస్థాపక చైర్మన్ సేవారత్న అవార్డు గ్రహీత కీ.శే శింగిరికొండ రామాంజనేయులు ఆశిస్సులతో ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరి కొండ మాధశంకర్ రజిని గుప్తా ఆధ్వర్యంలో పుష్పాభిషేకం పడిపూజ మహోత్సవంలో దాతలు మాజీ నర్సంపేట శాసన సభ్యులు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి సునంద దంపతులు దాతృత్వంలో పడిపూజ నిర్వాహకులు వెంకటేశ్వరపూజ నిర్వాహణలో ఆలయ ప్రాంగణంలో స్వామివారి బంగారు పూత 18 పడిమెట్ల వేదిక ముందు భాగంలో 18 కలిఇశాలతో గంగాపూజలతో జ్యోతి ప్రజ్వలన ప్రారంభంతో గణపతి పూజ మొదలు కొని మణింకరుడు అయ్యప్పస్వామికి పంచామృతం, తేనాభిషేకం నేయాభిషేకం పాలాబిషేకం పెరిగాభిషేకం, ధనాభిషేకం పసుపు, కుంకుమ చందనం బస్మాభిషేకం అభిషేకాలతో పూజలు నిర్వహించగా అలంకార ప్రియుడిగా మార్చుఒకిన పడిపూజ తాత వారి బృందం ఆలయ చైర్మన్ చేతుల మీదుగా తీసుకున్న నూతన వస్త్రాలు ధరించి స్వామివారి నైవేద్యం శిరస్సుపై తీసుకువస్తు నాట్యంతో మాలాధర స్వాముల భక్తుల శరణు ఘోష కీర్తనలతో ఆలయం స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, ఈశ్వరయ్యగుప్త, బాల్నె సర్వేశం, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన గ్రామ కమిటి ఎన్నిక



**దుగ్గొండి, జనవరి 1, ప్రభాతవార్త**

భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బొడిగె రవిని కమిటి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని మహ్మ దాపురం గ్రామంలో ఆదివారం భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం జరిగింది. ఉపాధ్యక్షులుగా చొప్పరి కొమ్మాలు, ప్రధాన కార్యదర్శిగా కానుగుల స్వామి, సహాయ కార్యదర్శి వై.కుమారస్వామి, కోశాధికారి చొప్పరి రవి, శిరిడి చిట్టి ముద్రబోయిన నర్సింహస్వామి, కమిటీ సభ్యులు సిహెచ్ చిరంజీవి, గురుమూర్తి, సమ్మయ్య, సురేష్, సుధాకర్‌లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బోల్ల కొమురయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికులకు ఏమి చేయడం లేదన్నారు. అర్హులైన వారికి పెన్షన్లు మంజూరి చేసి ఆదుకోవాలన్నారు. 29 చట్టాలను తొలగిస్తూ నాలుగు చట్టాలను ప్రవేశపెట్టి కార్పొరేట్ సంస్థలకు ఉపయోగపడే విధంగా చేయడం జరిగిందన్నారు.

# వైకుంఠ ఏకాదశికి దేవాలయం సర్వంసిద్ధం

**- ఉత్తరద్వార దర్శణానికి ఏర్పాట్లు**



**నల్లబెల్లి, జనవరి 1, ప్రభాతవార్త**

ధనుర్మాసాన్ని పురస్కరించుకొని జనవరి రెండో తేది సోమవారాన్ని పురస్క రించుకొని ఏకదశి ఉండటంతో ఈ ఏకాదశిని వైకుంఠ ఏకాదశిగా భక్తులు పేర్కొంటారు. వైష్ణవాలయాలు ఈ పర్వదినం రోజు ఉత్తర ద్వార దర్శ నంతో భక్తులు శ్రీమహావిష్ణువు దంపతులను దర్శించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని కొండా జీడికంటి రామయ్యనగర్‌లో ఉన్నటువంటి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం వైకుంఠ ఏకాదశి కోసం భక్తుల సౌకర్యార్థం సర్వం సిద్ధం చేసినట్లు దేవాలయ వ్యవస్థాపక రాజపోషకులు కొండలక్ష్మణస్వామి, భాస్కరస్వామి, కృష్ణస్వామి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఉత్తర ద్వార దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసి సోమవారం వేకువ జామునుండి రాత్రి 9గంటల వరకు నిరంతరం పూజలతో పాటు స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం సౌకర్యాలు కల్పించినట్లు వారు తెలియజేశారు. ఉదయం దేవాలయ సంప్రోక్షణ స్వామివారికి ప్రత్యేక అలంకరణతో కూడిన పూజలు, అఖండ హారతి, దీపారాధన, దాతల సహకారంతో మహాప్రసాదవితరణ జరుగుతుందని వారు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారామ చంద్రస్వామిని దర్శించుకొని తరించాలని వారు భక్తులను కోరారు.




# చెన్నారావుపేట తొలి మాజీ ఎంపిపి మృతి



**చెన్నారావుపేట, జనవరి 1, ప్రభాతవార్త**

అనారోగ్యంతో చెన్నారావుపేట మండల తొలి మాజీ ఎంపిపి మృతిచెందిన సంఘటన మండలంలోని ఆదివారం నెలకొంది. స్థానిక ముగ్ధంపురం గ్రామానికి చెందిన తొలి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు అర్షనపల్లి రాజేశ్వర్‌రావు(87) కొంత కాలంగా అనారోగ్యానికి గురయ్యారు. ఈ క్రమంలోనే హన్మకొండలో తన కుమారుడు వద్ద ఉంటున్న రాజేశ్వంరావు శనివారం సాయంత్రం మృతిచెందాడని స్థానికులు పేరొన్కన్నారు. కాగా రాజేశ్వర్‌రావు 1984లో మండల పరిషత్ ఆవిర్భవించాక తొలి సారిగా ఎంసిపిఐయు పార్టీ నుండి ఎంపిపిగా ఎన్నికయ్యారు. అంతకు ముందే రాజేశ్వర్‌రావు చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా పనిచేశారన్నారు. అంతేగాక ముగ్ధంపురం గ్రామానికి సుమారు 30 ఏండ్లుగా గ్రామ సర్పంచ్‌గా పనిచేశారన్నారు. వీరితో పాటే శ్రీరామ రైతు విత్తన పరపతి సంఘానికి బాధ్యుడిగా పనిచేయడమే గాక భారతీయ పురుషుల పొదుపు సంఘానికి స్థలాన్ని ఉచితంగా అందించాడన్నారు. రాజకీయాల్లో ఉంటూనే మరోపక్క పేద ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేశాడన్నారు. ఆయన చేసిన సహకారం ప్రోత్సాహంతోనే ముగ్ధంపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశాడన్నారు.

**పలువురి సంతాపం...**

కాగా విషయం తెలుసుకున్న పలువురు నాయకులు ముగ్ధంపురానికి వెళ్లి రాజేశ్వరావు మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో రెడ్డి సంక్షేమ సంఘం జెఎసి కార్యదర్శి గోపు జైపాల్‌రెడ్డి, నర్సంపేట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, చెన్నారావుపేట మాజీ సొసైటి చైర్మన్ రాదారపు సాంబరెడ్డి, సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి, సుధాకర్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి పూర్తి బాధ్యత మాదే



**నల్లబెల్లి, జనవరి 1, ప్రభాతవార్త**

నల్లబెల్లి ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ సొంత గ్రామమైన ముచ్చింపుల గ్రామాన్ని అభివృద్ధి పరచడంలో పూర్తి బాధ్యత తనదే అని పేర్కొన్నారు. ఆదివారం ముచ్చింపుల గ్రామంలో 17లక్షల రూపాయల నిధులతో మంజూరి అయిన సీసీ రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ బొట్ల సువర్ణ ఎల్లస్వామి అధ్యఓతన ఆమె ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముచ్చింపుల గ్రామ ప్రజల రుణం తీర్చుకుంటానని గ్రామాభివృద్ధికి ఎల్లవేలలా ముందుంటానని గ్రామస్తులకు హామి ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో చేపడుతున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో ఈ అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. 8లక్షల రూపాయల నిధులతో గ్రామ ఊర చెరువు ఎస్సారెస్పి 17ఎల్ రెండు వైపుల గౌడ్‌వాల్, మూడు లక్షల రూపాయల నిధులతో చెరువుమెట్లు, నూతన గ్రామ పంచాయతీ భవనం హెల్త్ సబ్‌సెంటర్ రైతు వేదిక మిషన్‌భగీరథ అదనపు మంచినీటి ట్యాంకు ప్రతి వాడకు భగీరథ పైప్‌లైన్ లాంటి మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికే గ్రామాల్లో అనేకం చేపట్టామని రాబోయే రెండేళ్లలో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టి ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యవక్రమంలో వైస్ ఎంపిపి గందె శ్రీలత, శ్రీనివాస్‌గుప్తా, మామిండ్ల వీరయ్యపల్లి సర్పంచ్ ఊరటి అమరేందర్, ఆర్ఎస్ఎస్ గ్రామ కోఆర్డినేటర్ పులి సంతోష్‌కుమార్, క్లస్టర్ ఇంచార్జి మామిండ్ల చిన్నమోహన్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు బట్టల పంపిణీ

## కమలాపురంలో నూతన సంవత్సర వేడుకలు హాజరైన ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి

మంగపేట జనవరి1, ప్రభాతవార్త



మంగపేట మండలంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కమలాపురంలోని చర్చిల్లో క్రైస్తవులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ ములుగు జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య హాజరై నిరు పేదలకు కొత్త బట్టలు అందించారు.కమలాపురంలోని బిల్ట్ ఫ్యాక్టరీ వద్ద ఉన్న నూతనంగా నిర్మించిన చర్చిలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గుమ్మడి సోమయ్య హాజరై మాట్లాడారు. నిరు పేదలకు బట్టలు అందించారు. ఈకార్యక్రమంలో బీసీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహారావు, మండల ఉపాధ్యక్షులు తూడి భగవాన్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి తోట అశోక్, పడమటిరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

### పలువురు ప్రముఖుల నూతన సంవత్సర శుభాకాంక్షలు

మంగపేట మండలంలోని పలు పార్టీలకు చెందిన అధికారులు, నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంగపేట మండలానికి చెందిన బిజేపీ రాష్ట్ర నాయకులు తాటి క్రిష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొమురం ధనలక్ష్మీ, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వత్సవాయి శ్రీధర్‌వర్మ, పీఏసీఎస్ చైర్మెన్ తోట రమేష్, మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, బిజేపీ మండల అధ్యక్షులు లోడె శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి,

**అధికారులు**

మంగపేట తహశీల్దార్ ఎంపెళ్ళి శ్రీనివాసులు, ఎస్సై తాహెర్‌బాబా, ఎంపీడీఓ కర్నాటి శ్రీధర్‌తదితరులు మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.







## జీవంతరావు పల్లెలో ఎమ్మెల్యే సీతక్క వేడుకలు

### నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డా. సీతక్క

ములుగు, జనవరి 1, ప్రభాతవార్త :

ములుగు మండలంలోని జీవంతరావు పల్లె గ్రామంలో యూత్ కాంగ్రెస్



జిల్లా అధ్యక్షులు బానోతు రవి చందర్ ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం హాజరైన ప్రతి ఒక్కరికి ఆమె నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రత్నం భద్రయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దేవ్ సింగ్, యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వంశీ, వార్డు సభ్యులు కృష్ణ, శ్రీధర్, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మధు, కిషోర్ పాల్గొన్నారు.

## గొర్రు కొట్టి... యూరియా చల్లి... నాటు వేసి

### సెలవు రోజు సైతం వ్యవసాయ పనులు పలువురికి ఆదర్శమవుతున్న సబ్ రిజిస్ట్రార్

ములుగు, జనవరి 1, ప్రభాతవార్త :

రైతు వ్యవసాయానికి దూరమైతే మానవ మనుగడే



కనుమరుగవుతుందని, ఇలాంటి సమయంలో మేము ఉన్నామనే భరోసా కల్పించాల్సిన అవసరం అందరిపైన ఉందని ములుగు, జయశంకర్ భూపాలపల్లి సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. నూతన సంవత్సరం 2023 ఆదివారం రోజున ఆమె ములుగు మండలం తన స్వగ్రామం రామచంద్రాపురం లో నాగం జయమ్మ సిద్దిరెడ్డి దంపతుల వరి పొలంలో గొర్రు పట్టుకొని జంబు కొట్టారు. పొలంలో పిండి చల్లి నారు పీకడంతో పాటు మహిళలతో కలిసి రోజంతా నాటు వేసి, మధ్యాహ్నం అన్నం





తిన్నారు. రోజంతా పని చేసినందుకు గాను తస్లీమాకు రైతులు రూ. 250 కూలీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయం యొక్క విలువ తెలియక చాలా మంది చులకనగా చూస్తున్నారని, సమస్త లోకానికి అన్నం పెట్టే రైతన్నే లేకపోతే మానవ మనుగడే కనుమరుగు అవుతుందని తస్లీమా అన్నారు. తల్లిదండ్రులు రోజంతా కష్టపడితే 250 రూపాయలు వస్తాయని, వాటి విలువ తెలియక చాలా మంది యువత సినిమాలకు, పబ్బులకు వెళ్లి డబ్బులు వృథా చేస్తున్నారని ఆమె తెలిపారు. అలా కాకుండా యువతీ యువకులు తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని వారికి ఆసరాగా నిలవాలని తస్లీమా అన్నారు. అనంతరం అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## వాసవి మహిళా సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలు

ఏటూర్‌నాగారం, జనవరి 1, ప్రభాతవార్త:

నూతన సంవత్సరం సందర్భంగా వాసవి మహిళా సంఘం ఆధ్వర్యంలో



ఆదివారం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుతూ మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండలంలోని మహిళలందరూ ఆనందోత్సాహాల నడుమ నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బచ్చు స్వాతి, గుంత సాధన, బొలుసాని కవిత, బచ్చు అరుణ, నాగరత్నం, గంజి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ రఘుపతికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాగేందర్

జనగామ టౌన్, జనవరి1 ప్రభాతవార్త :

నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం ఎస్ఐ రఘుపతిని కలిసి పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా లింగాలఘణపురం వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బోయిని రాజు తదితరులు ఆదివారం మర్యాదపూర్వకంగా ఎస్ఐ రఘుపతిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా ఎస్ఐ రఘుపతి మాట్లాడుతూ ప్రజలందరు నూతన సంవత్సర వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా జరుపుకోవాలని సూచించారు.



## బాధిత కుటుంబానికి పరామర్శ

కొడకండ్ల, జనవరి1 ప్రభాతవార్త :

మండలంలోని రామవరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ వార్డుసభ్యులు ఎడెల్లి రవి తండ్రి యాదగిరి శనివారం తిరుమలగిరిలో రోడ్డుప్రమాదంలో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ వారి నివాసానికి వెళ్లి భౌతికకాయం సందర్శించి నివాళుల ర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మందుల శిరీష్, మల్లేశ్, ఎఫ్ఎస్ సీఎస్ వైస్‌చైర్మన్ మేటి సోమరాములు, గ్రామపార్టీ అధ్యక్షులు ఎండి. యాకూబ్, వార్డుసభ్యులు పి.కుమార్, ఎ.ఆశయ్య, నాయకులు సురేష్, నరసింహాస్వామి, నవీన్, సందీప్, సురేష్, శ్రీను, రణధీర్, బొమ్మగాని శ్రీను పాల్గొన్నారు.



## కొండగట్టు అంజన్న దర్శనానికి తరలివచ్చిన ప్రముఖులు

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దర్శనానికి నూతన సంవత్సరం రోజు వివిధ ప్రాంతాల నుండి ప్రముఖులు తరలి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జీ మేడిపల్లి సత్యం, సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్‌లు శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. అంతేకాకుండా వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు సత్యనారాయణ, గంగాధర్, సత్యరాజ్ వర్మ, సుమన్ రెడ్డి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అధినేత షర్మిల అధికారంలోకి రావాలని కోరుకుంటూ స్వామివారి సన్నిధిలో ముడుపులు కట్టారు.

జనగామ వార్త

# ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

**జనగామ టౌన్,జనవరి1 ప్రభాతవార్త :**

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం అని జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య అన్నారు. జనగామ పట్టణంలోని 13వ వార్డుకు చెందిన గంధమల్ల శ్రీకాంత్ ప్రైవేటు ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న తరుణంలో ప్రమాదం జరిగి అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్స చేయాల్సిన తరుణంలో ఆర్థిక ఇబ్బందులు ఉండగా స్థానిక నాయకుడు పానుగంటి ప్రవీణ్‌కుమార్ ద్వారాజనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే సీఎం కేసీఆర్‌కు పరిస్థితి తెలిపి ఒకలక్ష రూపాయలు ఎల్‌ఓసీ అందచేశారు. ఈసందర్భంగా ఆదివారం జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయయ చేతుల మీదుగా అందచేశారు. అనంతరం పోకల జమున లింగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యం అని, అందుకోసం అనారోగ్యం బారిన పడినవారికి వైద్య చికిత్స నిమిత్తం సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు, ఎల్‌వోసీలను సీఎం కేసీఆర్ అందచేస్తున్నారన్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు దేశంలో అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈసందర్భంగా శ్రీకాంత్ కుటుంబ సభ్యులు సీఎం కేసీఆర్, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, పానుగంటి ప్రవీణ్‌లకు కృతజ్ఞతలు తెలియచేశారు.



# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**బచ్చన్నపేట, జనవరి1 ప్రభాతవార్త :**

కోటి ఆశలు, కొంగొత్త ఆశయాలతో మండలం అంతటా ప్రజలు నూతన ఏడాదికి ఘనంగా స్వాగతం పలికారు. పాత ఏడాది మిగిల్చిన జ్ఞాపకాలతో సరికొత్త లక్ష్యాలతో కొత్తసంవత్సరంలోకి అడుగుపెట్టారు. చిన్నాపెద్దా అని తేడాలేకుండా ప్రజలంతా సంబరాల్లో మునిగిపోయారు. కొత్త ఏడాది అందరికి శుభాలు కలగాలని ఆకాంక్షించారు. మండలకేంద్రం మొదలు పట్టణాలు, పల్లెల్లో యువత కేరింతలు కొట్టారు. 2022కు వీడ్కోలు పలికి 2023కి వెల్‌కమ్ చెబుతూ ఆనంద డోలికల్లో తేలిపోయారు. ఈసందర్భంగా కేక్ కట్‌చేసి ఆటపాటలతో ఉత్సాహంగా నూతన సంత్సర వేడుకలను గడిపారు. మరోవైపు అర్థరాత్రి నుంచే మహిళలు ఇళ్లముందు వాకిళ్లను రంగురంగుల ముగ్గులతో అందంగా తీర్చిదిద్దారు. మండలకేంద్రంలోని కల్వరి పెంతెకొస్తు చర్చిలో పాస్టర్ సత్యప్రభు ఆధ్వర్యంలో ఎస్ఐ సృజన్‌కుమార్ నూతనసంవత్సరం కేక్ కట్‌చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గోపాల్‌నగర్‌సర్పంచ్ మధుప్రసాద్, ఏఎస్ఐ కెవిడీఎల్ఎన్. మూరినత, రామదాసు, పర్వతం ఐలయ్య, సుగుణాకర్, రవి, వెంకట్ పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, సిబ్బంది

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యకు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాను అన్ని పారామీటర్లు రాష్ట్రంలోనే ముందువరుసలో ఉంచేందుకు ప్రణాళికాబద్దంగా మరింత ఉత్సాహంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే విద్య, వైద్యం, ఆరోగ్యం వివిధ సంక్షేమ పథకాల అమలులో అధికారులు క్షేత్రస్థాయిలో బాగా పనిచేస్తున్నారని తెలిపారు. జిల్లా ప్రజలకు అధికారులకు సిబ్బందికి ఆయన ఆంగ్లనూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం అధికారులు, సిబ్బంది అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌ను కలిసి స్వీట్స్, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, సీపీవో ఇస్మాయిల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మహేందర్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ డాక్టర్ వెంకన్న, డీసీఎస్‌వో రోజారాణి, ఇండస్ట్రీ అధికారి కె.రమేష్, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, డీఎం సంధ్యారాణి, జిల్లా మైనింగ్ అధికారి రామాచారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూరి, జిల్లాలోని అధికారులు, ఎంపీడీఓలు, సిబ్బంది పాల్గొన్నారు.



# కన్నుల పండువగా నూతనసంవత్సర వేడుకలు

**జఫర్‌గడ్, జనవరి1 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కళ్యాణ మండపంలో నూతన సంవత్సర వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈసందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు పెద్దఎత్తున



వైశ్యసంఘంకు చేరుకుని మొదటగా వారి కులదైవమైన వాసవిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరికి నూతన సంవత్సరంలో మంచి జరగాలని ప్రార్థించారు. అనంతరం పిల్లలు, పెద్దలు ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం కేక్ కట్‌చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో గందె సోమన్న, గందె సీతారాములు, అంచూరి యుగేందర్, ఇమ్మడి అశోక్, బోనగిరి శ్రవణ్‌కుమార్, దాంసెట్టి రామయ్య, పాలకుర్తి రాజన్న, దొడ్డ రమేష్, దంసెట్టి సోమేశ్వర్, గందె మురళి, హరిశంకర్, దొడ్డ రాజ్‌కుమార్, మణి, శివ, అంచూరి కమల పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలతో క్యాలెండర్ ఆవిష్కరణ

**బచ్చన్నపేట, జనవరి1 ప్రభాతవార్త :**

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప రూపొందించిన కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల చిత్రాలతో కూడిన క్యాలెండర్‌ను మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సద్దిసోమిరెడ్డి అధ్యక్షతన మండలకేంద్రంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులు సద్దిసోమిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన పథకాలతో కూడిన క్యాలెండర్‌ను మండలంలోని 26గ్రామాలలో ప్రతి బూత్ ప్రతి గడపకు చేరవేయాలని కార్యకర్తలను కోరారు. ఈ క్యాలెండర్‌లోని సమాచారాన్ని ప్రజలందరికి చేరవేసే విధంగా ముందస్తుగా ముందుకు వెళ్లాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, బచ్చన్నపేట మండల ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సీనియర్‌నాయకులు చంద్రమౌళి, జూకంటి గణేష్, నరేందర్‌రెడ్డి, పోతుల వెంకటేష్, జలేందర్, రాంబాబు, కిషన్, ప్రవీన్‌కుమార్, రామచంద్రం, రాజు పాల్గొన్నారు.



# పాలకుర్తిలో నూతన సంవత్సర సంబరాలు

**పాలకుర్తి, జనవరి1 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో ఆదివారం కేయూ జేఏసీ వైస్‌చైర్మన్, బీఆర్ఎస్ యువజన నాయకుడు డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో యువజన సోషల్ మీడియా, విద్యార్థి బీఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పాలకుర్తిని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్న మంత్రి దయాకర్‌రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసుకుంటూ గత సంవత్సర జ్ఞాపకాలను, నెమరవేసుకుంటు నూతన సంవత్సరంలో మంత్రి దయాకర్‌రావును ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాలలో ప్రజలకు చేరువగా ఉండాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ మెంబర్ మదారన మండలపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌కుమార్, అశోక్, కృష్ణ, వి.భాస్కర్, కిరణ్, నవీన్, సాగర్, సాయితేజ, జగదీష్, కళ్యాణ్, దిలీప్, కుమారస్వామి, అనిల్, సురేష్, సాఇవికాష్ పాల్గొన్నారు.



# పోచన్నపేటలో పూర్వ విద్యార్థుల క్యాలెండర్ ఆవిష్కరణ

**బచ్చన్నపేట, జనవరి1 ప్రభాతవార్త :**

పోచన్నపేట జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాల 2002-03 పూర్వ విద్యార్థులు 10వ తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో ఆదివారం పోచన్నపేటలోని జిల్లాపరిషత్ పాఠశాల ఆవరణలోని తెలంగాణ తల్లి విగ్రహం ముందు నూతన సంవత్సర క్యాలెండర్‌ను పాఠశాల హెచ్ఎం మూర్తి చేతులమీదుగా విడుదల చేయడం జరిగింది. అనంతరం హెచ్ఎం మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి చదువుకున్న స్కూల్‌కు తోడ్పాటు అందించాలని, విద్యార్థి ఎదుగుదలే ఉపాధ్యాయునికి ఆనందం కలిగిస్తుందని, క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో కార్తిక్, శర్మ, కేమిడి కనకరాజు, శివకుమార్, వెంకటేష్, పర్శరాములు, నర్సింహులు, షఫీ, ప్రశాంత్, రాజిరెడ్డి, జయపాల్‌రెడ్డి, జూల అనిల్ పాల్గొన్నారు.



# క్రికెట్ క్రీడలు ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్

**స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి1 ప్రభాతవార్త :**

స్టేషన్‌ఘన్‌పూర్ మండలం నమిలిగొండ గ్రామ శివారున కడియం ఫౌండేషన్ సౌజన్యంతో కడియం యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా మెగా క్రికెట్ పోటీలను ఆదివారం వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ గొడిశాల రవీందర్ టాస్‌వేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ క్రీడలకు పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఒక మంచి ఉద్దేశంతో కడియం ఫౌండేషన్‌వారు ఈ క్రీడా పోటీలకు సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయమన్నారు. క్రీడల వల్ల క్రీడాకారులకు మానసిక ఉల్లాసంతోపాటు వారి మధ్య స్నేహాభావం ఏర్పడుతుందనానరు. గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో ఆడాలని ఆయన కోరారు. అదేవిధంగా క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా క్రీడలు నిర్వహిస్తున్న కడియం యువసేన సభ్యులను ఈసందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో కడియం యువసేన అధ్యక్షులు ఎలమకంటి నాగరాజు, జిల్లా నాయకులు పల్లెరవీందర్, రాజేష్‌నాయక్, హఫీజ్, యువసేన సభ్యులు పాల్గొన్నారు.



## మేయర్ కమీషనర్‌లకు శుభాకాంక్షలు తెలిపిన బల్దియా ఉద్యోగులు, సిబ్బంది

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బల్దియాకు చెందిన వివిధ విభాగాల అధికారులు, జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు సిబ్బంది ఆదివారం ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ గుండు సుధారాణి, కమీషనర్ పి.ప్రావీణ్యతో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కలు, పుష్పగుచ్చాలు అందజేసి కేక్‌కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఈ నూతన సంవత్సరంలో అందరికీ శుభాలు జరగాలని ఆకాంక్షించిన నగర మేయర్ కమీషనర్ సిబ్బంది మరింత అంకితభావంతో పనిచేసి నగరానికి కీర్తి ప్రతిష్టలు విధి నిర్వహణలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. అనంతరంసిబ్బందికి మేయర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్, కమీషనర్‌లకు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో కార్పోరేటర్ డిప్యూటీ కమిషనర్లు, అనిసుర్ రషీద్, జోనా శ్రీనివాస్ రెడ్డి, ఎస్‌ఈ కృష్ణ రావు, సీఎంహెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్, పీఆర్ఓ ఆయూబ్ అలీ, డిసిపి ఈఈలు డీఈలు ఏసీపీలు ఆర్ఓలు సానిటరీ సూపర్వైజర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, ఏఈలు, బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు, ఆర్‌ఐలు, జేఏసీ అధ్యక్షులు గౌరీ శంకర్, కాంట్రాక్టర్లు, కార్యవర్గ సభ్యులు తదితరులున్నారు.





## వరంగల్ వార్త



## నగర సంకీర్తనలో పాల్గొన్న ఎమ్మెల్యే అరూరి

హసన్‌పర్తి ప్రభాతవార్త జనవరి 1:
మండలంలోని గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్‌లో శ్రీ అయ్యప్ప స్వాములు నిర్వహించిన నగర సంకీర్తనలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, వరంగల్ జిల్లా బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు అరూరి రమేశ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంకీర్తలో భక్తులు గ్రామ ప్రజలు పాల్గొని బజనలు చేస్తూ వీదుల వెంట అయప్ప ఉత్సవ విగ్రహంతో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్, స్థానిక భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్ర రెడ్డికి వినతి పత్రం అందజేత

### ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు రావుకార్ వెంకటేష్



ఏల్కతుర్తి ప్రభాతవార్త జనవరి 1:
మండలంలోని కోతుల నడుమలో ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎంగా పనిచేస్తున్న రావుకార్ వెంకటేష్ తెలంగాణ జిల్లా పిఆర్టియు జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైనందుకు మండల పిఆర్టియు నాయకులు అధ్యాపకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రావుకార్. వెంకటేష్ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డిని హైదరాబాదులో తన నివాసంలో కలిసి ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల సమస్యలను వివరించినట్లు అనగా ప్రమోషన్లు బదాలీలపై విషయాన్ని రాతపూర్వకంగా రాసి ఇచ్చి పలు సమస్యల పట్ల సబిత ఇంద్ర రెడ్డికి వివరించినట్లు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు రావు కార్. వెంకటేష్ విలేకరుల సమావేశంలో తెలిపారు. మి సమస్యలను ముఖ్యమంత్రి. కే చంద్రశేఖర్ రావు దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు. అలాగే జిల్లా పిఆర్టియు అధ్యక్షులుగా ఎన్నికేనందుకు రావుకార్ వెంకటేష్ ను సబితా ఇంద్ర రెడ్డి అభినందించినట్లు వారు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో వెంకటేష్ తో పాటు జిల్లా పిఆర్టియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ



పోచమ్మమైదాన్, ప్రభాతవార్త
వరంగల్ తూర్పు నియోజకవర్గం 23వ డివిజన్ మాజీ కార్పోరేటర్, గురుస్వామి యెలుగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో గత 24 సంవత్సరాల నుంచి ఆనవాయితీగా కొత్తవాడలోని ఆయన నివాసంలో ప్రాత:కాల సమయాన శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభంగా జరిగింది. ఆదివారం నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవానికి సుమారు 100 మంది గురుస్వాములు భజనలు, పాటలతో ప్రాంతం భక్తి పారవశ్యంతో నిండిపోయింది. అనంతరం భక్తులకు పలు రకాల పిండి వంటలతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత 24 సంవత్సరాలుగా జనవరి 1న అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం ఇంత వైభవంగా జరగడానికి కృషి చేసిన గురుస్వాములకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దువ్వల రాజేందర్, తుల రాజేందర్, కూరపాటి సంపత్, పి రమేష్ సృజన్, జి.శ్రీనివాస్, బి.రాజు, రంజిత్, వినీత్ అశోక్, గురుస్వాములు గజ్జల రాజ్‌కుమార్ శాస్త్రి మోతుక్కూరి సారంధి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించగా ముఖ్య నాయకులు నంబి మురళి, పాల్గొన్నారు.

## నూతన సంవత్సర కార్యక్రమాల్లో తూర్పు ఎమ్మెల్యే నరేందర్



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్
గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని గిర్మాజీపేటలో దుర్గేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఎలగంటి సతీష్, ఈగ రాజు ఏర్పాటు చేసిన మహా పడిపూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీఎస్ఐ చర్చిలలో జరిగిన నూతన సంవత్సర వేడుకలను ప్రారంభించి ప్రార్ధనలో పాల్గొన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను ఏసీపీలు కలకోట గిరికుమార్, మధుసూదన్, సీఐలు డి. మల్లేష్ గౌడ్, జీ. బాబులాల్, ఎస్సైలు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కార్పోరేటర్లు, సంఘ కాపరులు, స్థానిక పెద్దలు, బీఆర్ఎస్ నాయకులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్‌కు ఘన సన్మానం

వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త జనవరి 1:
వరంగల్ ట్రాఫిక్ సిఐ జి.బాబులాల్ ను తెలంగాణ ఆటో ట్రాలీ యూనియన్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జరుపుల వీరస్వామి ఆధ్వర్యంలో మర్యాత పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని ఐరన్ అండ్ మర్చంట్ వ్యాపారుస్తులు సలాకా రేకులు ఇనుప పైపులు రవాణా చేయడానికి ప్యాసింజర్ ఆటోలను వాడుతున్నారని వాటిని వాడడం వలన ప్రయాణికులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉంటుందని అన్నారు. రోడ్డు రవాణా సంస్థ నియమాల ప్రకారం నడుపుకునే ఆటో ట్రాలీలని ఐరన్ మర్చంట్‌తో పాటు ఇతర వాణిజ్య వ్యాపారస్తులు ఉపమోగించేలా చూడాలని విజ్ఞప్తి చేశామన్నారు. సానుకూలంగా స్పందించిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సమస్య పరిష్కరానికి ప్రయత్నం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్ల యూనియన్ జిల్లా నాయకులు కుడికాడ సురేష్, కోట చంద్రమౌళి, ముప్ప కిరణ్, ఒంగోలు బిక్షపతి, కొలువుల రాజు, మేడిపల్లి ఐలయ్య, నిడిగొండ రామకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## డివిజన్ ప్రజలకు క్యాలండర్ వితరణ



### రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి రాహత్‌పర్వీన్

వరంగల్ ప్రభాతవార్త జనవరి 1:
నూతన సంవత్సరం సందర్భంగా నగర డివిజన్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెంట్ అభ్యర్థి, రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి రాహత్ పర్వీన్ అన్నారు. ఆదివారం డివిజన్ ప్రజలకు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సర క్యాలెండర్లను పంచడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మొహమ్మద్ ఖాజా పాషా, సీనాయర్ నాయకులు వై భాస్కర్,డిస్టిక్ మైనారిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ జమీరుద్దీన్, సయ్యద్ అస్గర్ అలీ, గ్రేటర్ వరంగల్ సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, మొహమ్మద్ సమ్మద్ బాయ్, గ్రేటర్ వరంగల్ వైస్ సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఎండి.సమద్ భాయ్, గ్రేటర్ వరంగల్ వైస ప్రెసిడెంట్ సీనియర్ నాయకులు దీపక్ బాయ్, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా పర్ణశాలలో తెప్పోత్సవం

## -గౌతమీనదిలో హంస వాహనంపై స్వామివారి విహారం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో ఆదివారం సాయంత్రం గౌతమీనదిలో శ్రీసీతారామచంద్రస్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమం కన్నులపండువగా నిర్వహించారు. గోదావరి నది వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించిన హంసవాహనంపైకి ఉత్సవమూర్తులను కూర్చోబెట్టి శాస్త్రయుక్తంగా నదిలో స్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమాన్ని వేదపండితులు వేదమంత్రోచ్ఛరణాల నడుమ బాణసంచా మేళతాళాల నడుమ మూడు పర్యాయాలు నదిలో విహరింపజేశారు. తొలుత ఉత్సవమూర్తులను మేళతాళాలతో ఆలయం నుండి పల్లకీపై ఊరేగింపుగా సమీప గోదావరి నది



వద్దకు తోడ్కొని వెళ్ళారు. గోదావరి వద్ద పూజా కార్యక్రమాల అనంతరం శ్రీసీతారామచంద్రస్వామి వారిని హంసవాహనంపై కూర్చోబెట్టారు. దేవాలయ ఏఈవో భవానిశంకర్ దంపతులు దుమ్ముగూడెం తహసిల్దార్ కే.చంద్రశేఖర్, ఎంపీడీవో చంద్రమౌళి, దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్, ఎంపీవో ముత్యాలరావు తదితరులు హంసవాహనంపై ఉన్న స్వామివారికి పూజలు నిర్వహించారు. తెప్పోత్సవం సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు, పర్ణశాలకు విచ్చేసిన భక్తులు తెప్పోత్సవ కార్యక్రమాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో గోదావరి నదీ తీరం వద్దకు వచ్చి తెప్పోత్సవ కార్యక్రమాన్ని తిలకించారు. జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ అనే నినాదాలతో గోదావరి నదీ తీరం మారుమ్రోగింది. ఇదిలా ఉండగా సోమవారం ఉదయం తెల్లవారుజామున 5 గంటల నుండి 6 గంటల వరకు ఉత్తరద్వారదర్శనం ద్వారా స్వామి వారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఇందుకు అన్ని ఏర్పాట్లను దేవాదాయ శాఖ అధికారులు పూర్తి చేశారు. పర్ణశాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దుమ్ముగూడెం మండల అధికారులు, గ్రామపంచాయతీ అధికారులు దుమ్ముగూడెం సీ.ఐ దోమల రమేష్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, నీటిపారుదల



శాఖ అధికారులు పంచాయతీరాజ్ శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# హ్యాపీ న్యూ ఇయర్ జోష్

## -ప్రత్యేకంగా చర్చిల్లో ప్రార్థనలు
## -పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో న్యూ ఇయర్ వేడుకలు
## -పలు పార్టీల, యూనియన్ కార్యాలయాల్లో స్వీట్ల పంపిణీ
## -ఆనందంలో యువత కేరింతలు

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 1:**
పినపాక నియోజకవర్గంలో న్యూ ఇయర్ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. కొత్త ఆశలు సరికొత్త ఆశయాలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ హ్యాపీ న్యూ ఇయర్ జోష్‌తో ఒకరినొకరు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆనందోత్సాహాలతో కేక్‌లు కట్ చేసి పంచి పెట్టారు. యువత కేరింతలు కొడుతూ ఆనందంతో బాణా సంచాలు కాల్చి బైక్ ర్యాలీ నిర్వహించారు. పలు ప్రాంతాల్లో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి కొత్త సంవత్సరం సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.



**-మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో...**
మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు న్యూ ఇయర్ కేక్ కట్ చేసి ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఎలాంటి కష్టాల బారిన పడకుండా కుటుంబంతో కలిసి ఆనందంతో జీవించాలన్నారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

**పాల్వంచ, జనవరి 1 - ప్రభాతవార్త:**
మండలంలోని పెద్దమ్మతల్లిని నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆంగ్ల నూతన సంవత్సరం, ఆదివారం కావడంతో వేల సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక గోత్రనామార్చన పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో రజనీకుమారి, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు. ఈ నెల 6వ తేదీన ఆలయంలో ఛండీహోమం ఉంటుందని అన్నారు.



# ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం, జనవరి 1, ప్రభాతవార్త :**
నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ జర్నలిస్టుల ఆత్మీయ నూతన సంవత్సర వేడుకలు ఖమ్మం ప్రెస్‌క్లబ్లఓ లట్టహాసంగా ఆదివారం నిర్వహించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు, మైసా పాపారావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకకు టీయుడబ్ల్యుజె (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టెకోల రాంనారాయణ, టీయుడబ్ల్యుజే (టీజెఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, టీడబ్ల్యుజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె శ్రీనివాసరెడ్డి, ఐజేయు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావులు మాజరై జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ..... నూతన సంవత్సర వేడుకలకు యూనియన్ల కతీతంగా జర్నలిస్టులు భారీగా తరలిరావడం అభినందనీయమన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఇలాగే కలిసికట్టుగా ఐక్యతతో ముందుకు సాగాలని కోరారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఇంటి స్థలాల సాధనకు కృషి చేయాలని, అదే విధంగా ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు. శ్రీఇనవాసరెడ్డి, సీవీఆర్ శ్రీనివాస్, కురాకుల గోపి, టీఎస్ చక్రవర్తి, గోవింద్, బాలబత్తుల రాఘవ, అమరవరపు కోటేశ్వరరావు, జనతా శివ, నామా పురుషోత్తం, యలమందల జగదీష్, కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, ముత్యాల కోటేశ్వరరావు, వేణు, మాదవ్, చెరుకుపల్లి శ్రీనివాస్, జానీపాషా, తిరుపతిరావు, మేడి రమేష్, ఉత్కంఠం శ్రీనివాస్, జీవన్‌రెడ్డి, రామకృష్ణ, మోహన్, సికే న్యూస్ ఉపేందర్, పానకాలరావు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రితో పాటు ప్రముఖులకు టీయుడబ్ల్యుజే శుభాకాంక్షలు

## ఆకుతోట ఆదినారాయణకు అభినందనలు వెల్లువ

**ఖమ్మం విద్యావిభాగం, జనవరి 1, ప్రభాతవార్త :**
నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టుల బృందం ఆదివారం



రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో పాటు పలువురు ప్రముఖులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను తన క్యాంప్ కార్యాలయంలో మంత్రి పువ్వాడను కలిసి జర్నలిస్ట్ యూనియన్ నాయకులు పుష్ప గుచ్ఛాలు, నోట్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి స్పందిస్తూ ఇటీవల జరిగిన



జర్నలిస్టుల ఉమ్మడి ఖమ్మం జిల్లా మహాసభలో మరోమారు జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ఆకుతోట ఆదినారాయణను అభినందించి ఆప్యాయంగా అలింగణం చేసుకున్నారు.

**- జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్లకు శుభాకాంక్షలు**
జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, పోలీసు కమిషనర్ విష్ణు ఎస్ వారియర్, జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్‌లను జర్నలిస్టుల బృందం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్‌లు అప్యాయంగా పలకరించి ఇటీవల ఎస్ఆర్ గార్డెన్‌లో జరిగిన జర్నలిస్టుల మహాసభను ప్రస్తావిస్తూ సభకు జర్నలిస్టులు భారీగా తరలిరావటం అభినందనీయమని జిల్లా అద్యక్షులు ఆకుతోట ఆదినారాయణను ప్రత్యేకంగా అభినందించారు.

**- మాజీ ఎంపీ పొంగులేటిని కలిసిన ఆదినారాయణ బృందం**
టీయుడబ్ల్యుజె (టీజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టుల బృందం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని తన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2వ సారి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ఆకుతోట ఆదినారాయణను అదే విధంగా వివిధ విబాగాల్లో నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు.

**- తుమ్మలను కలిసిన టీయుడబ్ల్యుజే నేతలు**
మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును జర్నలిస్టుల బృందం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన



జిల్లా కార్యవర్గాన్ని తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. టీయుడబ్ల్యుజే (టీజెఎఫ్) జిల్లా ప్రదాన కార్యదర్శి చిర్రా రవి, ఉపాధ్యక్షులు వెన్నబోయిన సాంబశివరావు, బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్‌రెడ్డి, టీఎస్ చక్రవర్తి, టెంజు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, రజినీకాంత్, ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు, కోశాధికారి కొరకొప్పుల రాంబాబు, బిక్కి గోపి, నగర అద్యక్షులు బాలబత్తుల రాఘవ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, నాయకులు జానీపాషా, పిన్ని సత్య నారాయణ, ఉత్కంఠం శ్రీనివాస్, పానకాలరావు, ఈసంపల్లి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# కాటారం వార్త

## కాంగ్రెస్ సర్కారుతో సకల సమస్యలు పరిష్కారం

**-కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు**



**మొగుళ్లపల్లి, జనవరి 1, ప్రభాతవార్త**

దేశంలో, రాష్ట్రంలో సబ్బండ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే అది కాంగ్రెస్ పార్టీ సర్కారుతో సాధ్యమవుతుందని, కాంగ్రెస్ హయంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందనీ టిపిసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఆకుతోట కుమారస్వామి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సత్యనారాయణ రావు మాట్లాడుతూ..పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త సమన్వయంతో పని చేయాలని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారంలోకి రావడం ఖాయమని, ధీమా వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించడంతో టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో పేదవారు బ్రతకలేని పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేఖ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దుర్మార్గమైన పాలన చేస్తున్నాయని ప్రజలు బుద్ధి చెప్పాల్సిన తరుణవ ఆసన్నమైందని అన్నారు. దేశానికి దశదిశ నిర్దేశించ గల బలమైన నాయకుడు రాహుల్ గాంధీ అని, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి, తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీయేనని ఉద్ఘాటించారు. ఉపాధి హామీలో పేరు నమోదు చేసుకున్న భూమి లేని రైతు కూలీలకు ఏడాదికి రూ.12వేలు, రైతుల పంటకు గిట్టుబాటు ధర, పండిన ప్రతి గింజను కొంటామన్నారు. ఈసమావేశంలో మొగుళ్లపల్లి గ్రామ అధ్యక్షుడు క్యాతరాజు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్, సీనీయర్ నాయకులు పోలీనేని లింగారావు, మండల రవీందర్, తక్కల్లపల్లి రాజు, మేడిశెట్టి మొగిలి, అచ్చ శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, నీరటి మహేందర్, నీల రాజు, ప్రసాద్‌లతో పాటు పలువురు సీనీయర్ నాయకులు, పలు గ్రామ కమిటీల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



**కాటారం, జనవరి 1, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్ ఆధ్వర్యంలో నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేసుకున్నారు. ఈసందర్భంగా ఒకరికొకరూ తీపి పంపకాలు చేసుకొని నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలను తెలియజేసుకున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, కొత్తపల్లి సర్పంచ్ రఘురాం, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుంజులు తగ్గేదేలే...

**◆పందేలకు సై అంటున్న కోడిపుంజులు..? ◆శిక్షణలో మునిగిన పందెం రాయుళ్లు...! ◆అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు ◆కొయ్యూర్ ఎస్ఐ వి.నరేష్**



**మల్హర్‌రావు, జనవరి 1, ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు జనవరి ఒకటో తేదీ నుంచే కోడి పందేలకు పుంజులు సై అంటూ కాలు దువ్వుతున్నాయి. వివరాల్లోకి వెళితే..జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలకేంద్రమైన తాడిచర్లతో పాటు మల్లారం, చిన్నతూండ్ల, పెద్ద తూండ్ల, కొయ్యూరు తదితర గ్రామాల్లో కొందరూ వ్యక్తులు జనవరి ఒకటో తేది నుండి గ్రామాల్లో సంక్రాంతి సందడి నెలకొంది. పండగ అంటే ఒకప్పుడు ముత్యాల ముగ్గులు, డుడూ బసవన్నలు హరి దాసు కీర్తనలు ఉండేది కానీ మండలంలోని తాడచర్లలో మాత్రం కోడి పందేలకు నిలయంగా మారు తోంది. ఒకటో తేదీ నుంచే ఈపందేలను కొందరూ సన్నద్ధం అవుతు న్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. నూతన ఆంగ్ల సంవత్సరం మొదటి రోజే జరిగే పందేలకు కోడి పుంజులను సిద్ధం చేసుకొని శిక్షణ ఇస్తూ కొందరూ బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. కాగా గత సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా తాడిచర్లలోని దేశబంధం సమీపంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో కోడి పందేలు నిర్వహిస్తూ పెద్ద ఎత్తున పందెం రాయుళ్ల పోలీసులకు చిక్కి భారీగా బైక్‌లు, సెల్ ఫోన్‌లు చిక్కిన విషయం విధితమే. ఈసారీ కూడా ఏమాత్రం తగ్గేదేలే అన్నట్లు అదే స్థాయిలో పందెం రాయుళ్లతో పాటు పందెం కోళ్లు కాలు దువ్వుతున్నట్లు గ్రామాల్లో జోరుగా చర్చ సాగుతోంది.

**-అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు...**

**-కొయ్యూర్ ఎస్ఐ వి.నరేష్**

సంక్రాంతి పండుగ ముసుగులో కోడిపందేలు, పేకాట వంటి అసాంఘీక కార్యకలాపాలకు మండల ప్రజలు దూరంగా ఉండాలని, చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైన సరే ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని కొయ్యూర్ ఎస్ఐ వి.నరేష్ హెచ్చరించారు.

# మరమ్మత్తుల్లోనూ నాణ్యత కరువు

**◆అధికారుల పర్యవేక్షణ లోపం ◆ఆర్అండ్‌బి రోడ్డు పనుల్లో నాణ్యతకు తిలోదకాలు ◆ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్**



**చిట్యాల, జనవరి 1, ప్రభాతవార్త**

మరమ్మత్తు పనుల్లో సైతం నాణ్యతలేని కంకరను వాడుతూ కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు చేపడుతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రోడ్ల మరమ్మత్తుల కోసం సంబంధిత అధికారులకు నేరుగా నిధులను కేటాయించింది. టెండర్లు అనంతరం పనులు ప్రారంభించాలని ఆదేశించింది. అయితే మండలకేంద్రం నుండి రేగొండ ఉన్న బిటీ రోడ్డు మరమ్మత్తు పనులకు నిధులు కేటాయించారు. గుంతలు పడిన రోడ్డును తొలగించి మరమ్మత్తులు చేయాల్సి ఉంటుంది. మరమ్మత్తు పనుల్లో నాణ్యత లేని ఎర్ర కంకర చూరను వాడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. నాణ్యతలేని మరమ్మత్తులు చేయడం వల్ల కొంతకాలానికి మళ్లీ పాత దుస్థితి నెలకొనబోతేందని చెబుతున్నారు. అయితే పనులను సైతం పూర్తి స్థాయిలో చేయకుండా వదిలేస్తున్నారని ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి బీటి రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత పాటించేలా చర్యలు తీసుకొని పూర్తిస్థాయిలో పనులను చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత శాఖ అధికారులను వివరణ కోసం యత్నించగా అందుబాటులోకి రాలేదు.

## కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా బుర్ర లక్ష్మణ్



**చిట్యాల, జనవరి 1, ప్రభాతవార్త**

కాంగ్రెస్ గ్రామ కమిటీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా బుర్ర లక్ష్మణ్ గౌడ్ ఎన్నికైనట్లు మండల అధ్యక్షుడు తిరుపతి తెలిపారు. ఈమేరకు ఆదివారం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. ప్రధాన కార్యదర్శిగా అంకం సురేష్, ఉపాధ్యక్షులుగా సరిగోమ్ముల సదయ్య, తాటికంటి రాజుకుమార్, సహయ కార్యదర్శులుగా చిలుముల రాజమౌళి, బైరం రామకృష్ణ, కోశాధికారిగా మొలుగూరి కుమార్, ప్రచార కార్యదర్శిగా బుర్ర కృష్ణ, సంకెళ్ల రమేష్, గైరవ సభ్యులుగా శనిగరపు మొగిలి, దాసరపు సాంభయ్య, బుర్ర రఘు, ఈగ కోటి, పాత సత్యనారాయణ, మూదం రాజకుమార్, గంగాధర్ రవి, బుర్ర కరుణాకర్ తదితరులను ఎన్నుకున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో మహిళా జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి-సత్యనారాయణ, మాజీ పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ బుర్ర శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ ఓరం సమ్మయ్య, నాయకులు దొడ్డి కిష్టయ్య, చిలుకల రాజకొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా గడ్డం కొమురయ్య, ఎంపిటీసీ దబ్బెట అనిల్, అల్లకొండ కుమార్, దాసరపు సృజన్, వర్కింగ్ కమిటీ ప్రసిడెంట్ మూల శంకర్ గౌడ్, కొడాలి సారయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన జాతర



**చిట్యాల, జనవరి 1, ప్రభాతవార్త**

మండలంలోని నైన్‌పాక గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసిం హస్వామి బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. జెడ్పీటీసీ గొర్రె సాగర్ హజరై జాతర ప్రారంభించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలి రోజు గణపతి పూజ, పుణ్యవచనములు, హోమాలతో దేవాలయం మారు మ్రోగింది. గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని తరించారు. సోమవారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరుగుత్తుని ఆలయ కమిటీ ఛైర్మన్ బీరవోలు రాంరెడ్డి తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం, కోలాట కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ప్రభాకర చార్యులు, సంపత్ రెడ్డి, పుష్పనీలా, మహేందర్, రవీందర్, రమేష్, రాజేందర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బాల్ బ్యాడ్మింటన్‌లో రాణించాలి..



**మొగుళ్లపల్లి, జనవరి 1, ప్రభాతవార్త**

మండలంలోని వేములపల్లి గ్రామంలోని బాల్ బాడ్మింటన్ సబ్ జూనియర్ క్రీడాకారులకు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గుత్తికొండ సాంభయ్య ఆదివారం క్రీడా సామాగ్రి, పుస్తకాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో మెలకువలు నేర్చుకొని, ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో క్రీడాకారులకు మరింత చేదోడుగా ఉంటానన్నారు. ఈకార్యక్రమంలో క్రీడాకారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి పెంపునకు ప్రతి ఉద్యోగి సహకరించాలి

**-గైర్హాజరు శాతం తగ్గింపునకు చర్యలు -కొత్త సంవత్సరంలో ఉత్పత్తి పెంపుకు ప్రణాళికలు -ఏరియా జీఎం బల్లారి శ్రీనివాసరావు**



**భూపాలపల్లి, జనవరి 01, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలో ఉత్పత్తి పెంపునకు ప్రతి ఉద్యోగి సహకరించాలని జనరల్ మేనేజర్ బల్లారి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం స్థానిక జీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నూతన సంవత్సరంను పురస్కరించుకొని ఏరియాకు చెందిన కార్మిక కుటుంబాలు, నాయకులు, ఉద్యోగులందరికి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో కొత్త జీవితంతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలోని గనులలో ఓసీపీలలో ఉత్పత్తి ఆశించిన మేరకు చేయలేక పోయామని, అంతే కాకుండా డిసెంబర్ మాసంలో 30 శాతం కార్మికులు గైరాజ్వర్ అయి నందున నిర్ధేశిత లక్ష్యంకు దూరంగా ఉన్నా మన్నారు. గైర్హాజర్ విషయంలో కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించినప్పటికి వారి విధానంలో మార్పు రావటం లేదని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా రక్షణ పరంగా తగు చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి రోజు షిప్టు సమయంలో రక్షణ విషయంలో అవగాహన కల్పించటం జరుగుతుందని అన్నారు. వాస్తవానికి రక్షణ విషయంలో యాజమాన్యంతో పాటు కార్మికులు సైతం భాద్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఏరియాలో హెల్మెట్ ధరించిన వారిని మాత్రమే విధులకు అనుమతి ఇవ్వటం మూలంగా ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పట్టాయని అన్నారు. ఓసీపీలలో మట్టి తవ్వకంతో పాటు బొగ్గు ఉత్పత్తి విషయంలో కాంట్రాక్టర్‌లు మరిన్ని పరికరాలను పెంచుటకు ఆదేశాలను ఇచ్చామన్నారు.




## ఎన్నికల్లో విజయం ఖాయం



**భూపాలపల్లి, జనవరి 01, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడోచ్చినా ఎగిరేది కాంగ్రేస్ జండానే అని భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో భూపాలపల్లి రూరల్ కాంగ్రేస్ మండల పార్టీ అద్యక్షుడు సుంకరి రామచంద్రయ్య అద్యక్షతన మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన కాంగ్రేస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న రోజులలో అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో సమస్యలను పరిష్కరించటంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, పాలకుల వైఖరితో పేద మద్య తరగతి ప్రజలు సైతం బతకలేని స్థితిలో ఉన్నారని అన్నారు. రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పాలక ప్రభుత్వాలకు ప్రజలు బుద్ది చెప్పాలని కోరారు. ఎనిమిదేళ్ల పాలనలో కేంద్రంలో మోడి ప్రభుత్వం, రాష్ట్రంలో కేసిఆర్ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో నాయకులు అంబాల శ్రీనివాస్, రాంనేని రవీందర్, బండి తిరుపతి, తోట రంజిత్, సురేష్, దుర్గేష్‌లతో పాలు పలువురు నాయకులు పాల్గోన్నారు.

# ప్రభుత్వ విప్ రేగాకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 1ః**

నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా ఆదివారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, పలు సంఘాల నాయకులు, అభిమానులు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు మండలాల





జడ్పీటీసీలు పోశం నర్సింహారావు, సూదిరెడ్డి సులక్షణ, ప్రముఖ కాంట్రాక్టర్ పీవీ చారి, ముక్కు నర్సారెడ్డి, విద్యుత్ శాఖ అధికారి ఏడీఈ జీవన్‌కుమార్, ఇరిగేషన్ శాఖ డీఈ జానీలతోపాటు పోలీసు శాఖ అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీ టీచర్స్ అసోషియేషన్ నాయకులు కలిసి న్యూ ఇయర్ క్యాలెండర్ ప్రభుత్వ విప్ రేగా చేతుల మీదుగా ఆవిష్కరించారు. మణుగూరు బార్ అసోషియేషన్ నాయకులు కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరు మండల రెడ్డి సమాఖ్య నాయకులు ఎస్‌కేటీ గ్రూప్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు, మణుగూరు, పినపాక, అశ్వాపురం, బూర్గంపాడు, గుండాల, ఆళ్లపల్లి, కరకగూడెం



మండలాల ప్రజాప్రతినిధులు, ఆయా మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, యూత్ నాయకులు కలిసి ప్రభుత్వ విప్ రేగాకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ తమ తమ రంగాల్లో విజయం సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

## ఫోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**భూపాలపల్లి, జనవరి 01, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఆదివారం ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై కేక్ కట్ చేసి జిల్లా ప్రజలకు, జిల్లా పోలీస్ అధికారులు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో జిల్లా అదనపు ఎస్పీ వి శ్రీనివాసులు, భూపాలపల్లి, కాటారం డీఎస్పీ ఏ రాములు, జి రాంమోహన్‌రెడ్డి, డిపిఓ అయూబ్‌ఖాన్, సూపరెండెంట్ సోఫియా సుల్తానా, జిల్లాలోని సీఐ, ఎస్ఐలు పాల్గోన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**అశ్వాపురం, ప్రభాతవార్త, జనవరి 1ః**

మండల పరిధిలోని మల్లెలమడుగులో గ్రామంలో ప్రమాదవశాత్తు పూరిల్లు దగ్ధమై నిరాశ్రయులైన గుంజల కృష్ణ నిరుపేద కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు అండగా నిలిచారు. నిరుపేద కుటుంబానికి ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు రూ.17,500 ఆర్థిక సహాయం అందజేశారు.



ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, సర్పంచ్ ముర్రి మల్లారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల కోడి అమరేందర్, జాలె రామకృష్ణారెడ్డి, సూది రెడ్డి గోపాలకృష్ణారెడ్డి, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ రేగా

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 1ః**

ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 2023 నూతన సంవత్సరం "వార్త" దిన పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ పథకాలు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ ప్రజల్లో ఉన్న సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తూ అగ్రగామిగా నిలుస్తున్న "వార్త"కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత సమాజంలో అవినీతి, అక్రమాలు నిర్భయం, నిష్పక్షపాతంగా, ప్రజల స్ఫూర్తితో ప్రచురిస్తూ పత్రిక విలువలు కాపాడటంలో



"వార్త" దిన పత్రిక ముందుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, అశ్వాపురం జడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, పినపాక ఎంపీపీ గుమ్మడి గాంధీ, ఆత్మ ఛైర్మన్ పొనుగోటి భద్రయ్య, ప్రముఖ కాంట్రాక్టర్ పీవీ చారి, మణుగూరు, పినపాక స్టాఫ్ రిపోర్టర్లు పిండిగ వెంకట్, ఈరెల్లి కిషోర్‌కుమార్, రిపోటర్లు కమటం వెంకన్న, ఎండీ రఫీ, శ్రీను, ఎస్డీ షాబీర్ పాషా, బి.రవిచందర్ పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీడీవో

**లక్ష్మీదేవిపల్లి, జనవరి 1 – ప్రభాతవార్త:**

నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌ను ఎంపీడీవోల సంఘం జిలాలన అధ్యక్షుడు రామారావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో విద్యాలత, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, ఎంపీడీవోల సంఘం జనరల్ సెక్రటరీ వీరబాబు, అప్పారావు, నాగేశ్వరరావు, ఆళ్లపల్లి ఎంపీడీవో మంగమ్మ, కరకరగూడెం ఎంపీడీవో డి.శ్రీనివాసరావు, అశ్వారావుపేట ఎంపీడీవో విద్యాధర్‌రావు, జూలూరుపాడు ఎంపీడీవో రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యంపి కవిత జన్మదిన వేడుకలు

**బారిగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపిన అబిమానులు**

ప్రభాతవార్త ప్రతినిధి మహబూబాబాద్

మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాలోత్‌కవిత జన్మదిన వేడుకలు జిల్లాకేంద్రంలోని యంపి క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. పార్లమెంటు పరిధిలోని మహబూబాబాద్ ఇల్లందు పినపాక భద్రాచలం నర్సంపేట నియోజకవర్గాల నుండి పార్టీకార్యకర్తలు అబిమానులు బారిగా తరలివచ్చి తమ అబిమాన నాయకురాలుకు బుకేలు ఇచ్చి శాలువాలతో సత్కరించారు. ఉదయం 9గంలనుండి ప్రారంభమైన వేడుకలు సాయంత్రంవరకు సాగినది. దోర్నకల్ నుండి ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తోపాటు యంపిపి లు జడ్‌పిచైర్మన్ మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నవీన్‌రావు, కేసముద్రం మాజీమార్కెట్ కమిటి చైర్మన్ పర్కాలశ్రీనివాసరెడి, కెవిఎస్ఎన్‌రెడ్డి ముత్యం వెంకన్న, ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం మండలనాయకులు ప్రవీణ్, భూతం వెంకన్న, జడ్‌పి కోఆప్షన్ సభ్యులు పాషా, మహబూబాబాద్ మార్కెట్‌కమిటి మాజీ వైస్ చైర్మన్ వెంకన్నలు కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .శబరి మలయాత్రకు వెళ్లడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న 21మంది స్వాములకు యంపి తన జన్మదిన సందర్భంగా అస్వాములకు ఆర్థిక సహాయం అందజేసింది. యంపి జన్మదిన వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలో బారి ప్రదర్శనతో గజమాలతో సత్కరించి క్యాంపు కార్యాలయం వరకు అబిబాదం చేస్తూ వచ్చారు. తన జన్మదిన వేడుకల సందర్భంగా వచ్చి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి యంపి కవిత కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రజాసేవలో ముందుకు సాగడం అభినందనీయం

గార్ల, జనవరి1 (ప్రభాతవార్త):

సమాజ లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోంటున్న వారికి ఆర్థిక సహకారం చేయడమే కాక ప్రజలకు పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేస్తున్న పంచాయితీ పారిశుధ్ధ్య కార్మికుల సేవలను గుర్తించి జస్ట్ ఫర్ లీవ్ సొసైటి సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు అందించడం అభినందనీయమని మేజర్ పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఎస్సై బాణోత్ వెంకన్న అన్నారు. జస్ట్‌ఫర్ లీవ్ సంస్థ 7వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక పంచాయితీ కార్యాలయ ఆవరణలో సంస్థ నిర్వహకులు గండి సీతారాములు గీత దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంపిణి కార్యక్రమంలో వారితో కలిసి మేజర్‌పంచాయితీ పారిశుధ్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణి చేశారు. తొలుత సంస్థ వార్షికోత్సవం కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు సామాజిక సేవలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సూచించారు. పంచాయితీలో పనిచేస్తున్న సీనియర్ కార్మికులను శాలువాలతో సన్మానించి సేవలకు గుర్తింపు ఇచ్చి ప్రోత్సహించారు. భవిష్యత్‌లో సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవాకార్యక్రమాలతో దిగ్విజయంగా ముందుకు సాగి ప్రజల హృదయాల్లో నిలవాలని సూచించారు. అనంతరం కార్మికులకు అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు గండి సీతారాములు గీత దంపతులు, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, వైస్‌చైర్మన్, బిఆర్ఎస్ పార్టి మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ప్రధానకార్యదర్శి, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ పానుగంటి రాధాకృష్ణ, ఉపసర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరావు, సిపిఎం మండల కన్వినర్ కందునూరి శ్రీనివాస్, పంచాయితీ సిబ్బంది కిషోర్, సిబ్బంది, తదితరులున్నారు.



## మృతిచెందిన రైతుకుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి

గార్ల, జనవరి1 (ప్రభాతవార్త):

అప్పులుతెచ్చి పెట్టుబడిగా పెట్టి పండించిన పంట సక్రమంగా చేతకందక అప్పులు తీరవని ఆత్మహత్యకు పాల్పడిన మండల పరిధి నగరం గ్రామానికి చెందిన గిరిజన రైతు సిద్దబోయిన సత్యనారాయణ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని కాంగ్రేస్ పార్టి ఇల్లందు నియోజకవర్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పార్టి ఆధ్వర్యంలో మృతుడి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఇంటి పెద్దదిక్కుకాస్త దూరం కావడం విచారకరమని, కాంగ్రేస్ పార్టి నుండి అందించే భీమాను కుటుంబానికి అందేలా కృషి చేస్తామని, కాంగ్రేస్ పార్టి ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని, కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో ఇల్లందు, గార్లమండలాల అధ్యక్షులు పులిసైదులు, ధనియాకుల రామారావు, నాయకులు సామ్రాట్, నగేష్, శ్రీను, ఎర్రయ్య, సమ్మయ్య, మంగయ్య, లక్ష్మయ్య, నర్సయ్య, రమేష్, పాపారావు, తదితరులున్నారు.



## భక్తిశ్రద్ధలతో 108పర్యాయములు హన్‌మాన్ చాలీసా

గార్ల, జనవరి1 (ప్రభాతవార్త):

జిల్లాలోనే చారిత్రకంగా ప్రసిద్దిగాంచిన మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో ఆదివారం 108 పర్యాయములు హన్‌మాన్ చాలీసాను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ధనుర్మాసవ్రత మహోత్స వాలను పురస్కరిం చుకొని ఆలయంలో వంశపారంపర్య అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ వారిచే నూతన సంవత్సరం సందర్భంగా శ్రీలక్ష్మీనారాయణ స్వామి, అమ్మవారలకు అభిషేకాలు జరిపించి, నూతన పట్టువస్త్రాలు, పూలమాలలతో వైభవంగా అలంకరించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనగా గోదాదేవి అమ్మవారికి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు, జక్కుల పాండురంగారావు పూజలో పాల్గొని భక్తజన మండలి, భక్తులు 108సార్లు హన్‌మాన్ చాలీసా పారాయణం భక్తిగా జరిపారు. ఈకార్యక్రమంలో వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు, అనుప్రియ, శ్రావణి, జక్కుల పాండురంగారావు, పబ్బిశెట్టి రంగారావు తరంగిణి దంపతులు, పుల్లఖండం కవిత, చందా రేవతి, పుల్లఖండం రాంబాబు కుమారి దంపతులు, పులిమాటి లక్ష్మీ, కందునూరి అరుణ, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## సురేందర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి1 (ప్రభాతవార్త) :

డివిజన్‌కేంద్రంలోని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతకుంట్ల నరేందర్‌రెడ్డి నివాసంలో ఆయన సోదరుడు మాజీ మార్కెట్ చైర్మన్,



మాజీ ఆర్‌టీసీ జోనల్ చైర్మన్ చింతకుంట్ల సురేందర్‌రెడ్డి ప్రథమ వర్ధంతి రెండురోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతకుంట్ల సురేందర్‌రెడ్డి చిత్ర పటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, జిల్లా నాయకులు ఆకుల కుమార్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మిత్రుడికి ఆర్థికసాయం అందించిన స్నేహితులు

జఫర్‌గడ్, జనవరి1 (ప్రభాతవార్త) :

మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో కలిసి చదువుకున్న రామవరం గ్రామానికి చెందిన కేదారి సత్యనారాయణ 1997-98లో పదవ తరగతి చదువుకున్నాడు. కేదారి సత్యనారాయణ అనారోగ్యానికి గురికాగా



తోటి సహచర మిత్రులు కలిసి రూ.25వేలు ఆర్థికసాయాన్ని ఆదివారం అందచేశారు. క్లాస్‌మెంట్స్ భవిష్యత్‌లో ఎవరికి ఆపద వచ్చినా ఎల్లవేళలా చేదోడు వాదోడుగా ఉండి భాగస్వాములై ఆపదలో ఉన్నవారికి అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.మదన్ మోహన్, మంచాల సంపత్, దిలీప్, భాస్కర్, కర్ణాకర్, రవి, రాజ్‌కుమార్, రాజు, యాకయ్య, నగేష్, వెంకటేశ్వర్లు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన చల్ల దంపతులు

స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి1 (ప్రభాతవార్త) :

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యను జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవితోపాటు స్టేషన్‌ఘన్‌పూర్ వైస్ ఎంపీపీ చల్ల సుధీర్‌రెడ్డి, తాటికొండ గ్రామ సర్పంచ్ చల్ల ఉమాసుధీర్‌రెడ్డి దంపతులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకేను అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తాటికొండ గ్రామాభివృద్ధికి సహకరించాలనివారు ఎమ్మెల్యేను కోరారు.



# తొర్రూరు వార్త

## బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎంపి కవిత

నెల్లికుదురు, జనవరి 01, ప్రభాతవార్త

బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి, అపదిలో ఉన్నామంటే మీకు నేనున్నానంటూ ముందుకు నడిచి ప్రజాసేవ చేస్తున్న జనహృదయ నాయకురాలు మానుకోట ఎంపి కవిత అని కవితమ్మ సైన్యం వ్యవస్థాపక



అధ్యక్షులు కొయ్యేడి వెంకన్న గౌడ్ అన్నారు. ఆదివారం ఎంపి కవిత జన్మధిన వేడుకను పురస్కరించుకుని మండల కేంద్రంలోని అస్పత్రిలో జన్మధిన కేక్‌ను కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అస్పత్రిలో ఉన్న రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కవితమ్మ సైన్యం మండల నాయకులు బత్తిని అజయ్‌గౌడ్, పొన్నం రాముగౌడ్‌లతో కలిసి మాట్లాడుతూ... దశాబ్దాల కాలంగా ప్రజసేవలో నిమగ్నమై ప్రజలకు నిరంతర సేవలు అందిస్తున్న మానుకోట ముద్దుబిడ్డ ప్రస్తుత మానుకోట ఎంపి కవిత మున్ముందు ఉన్నత పదవులు పొందాలని కొరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వరదోలు యాకయ్య, బాదావత్ ప్రవీణ్, ఆకుల మల్లేష్, కొయ్యేడి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి కవిత జన్మధిన వేడుకలో మండల నాయకులు

నర్సింహులపేట, జనవరి 1, ప్రభాతవార్త

మానుకోట పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత జన్మధిన వేడుకను ఆదివారం జిల్లా కేంద్రంలోని స్వగృహంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు ఆమెను కలుసుకుని ప్రత్యేక శుభాకాంక్షలు



తెలిపారు. అదేవ విదంగా మండలంలోని కొమ్ములవంచ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు తోట సురేష్ కుమారుడు తోట త్రినేత్రి పుట్టిన రోజు కావడంతో ఎంపి చేతుల మీదుగా కేక్‌ను కట్‌చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైస్ ఎంపిపి దేవేందర్, నర్సింహులపేట మాజీ సర్పంచ్ కాలుసాని దామోదర్‌రెడ్డి, తొర్రూరు ఏఎంసీ డైరెక్టర్ కొత్త రవీందర్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మెరుగు శంకర్‌గౌడ్, ఎంపిటీసీ ఫోరం మండల అధ్యక్షులు రవినాయక్, బండి రమేష్, బొల్లం రమేష్, మంద వెంకన్న, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కలిసిన పలువురు నాయకులు

నెల్లికుదురు, డిసెంబర్ 1, ప్రభాతవార్త

నూతన సంవత్సరం మొదటి రోజు జనవరి 1న పురస్కరించుకుని ఎమ్మెల్సీ తక్కెళ్ళపెల్లి రవీందర్‌రావును పలువురు నాయకులు జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో కలుసుకుని పుష్పగుచ్ఛాన్ని అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.వీరిలో కేసముద్రం మార్కెట్ చైర్మెన్ మర్రి నారాయణరావు, మాజీ మార్కెట్ వైస్‌చైర్మెన్ జెర్రిపోతుల వెంకన్న, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు,నెల్లికుదురు సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, మండలంలోని మునిగలవీడు మాజీ సర్పంచ్ పట్నశెట్టి నాగరాజు, కొప్పు శ్రీనివాస్, మంగళంపెల్లి కన్నాతోపాటు పలువురు ఉన్నారు.



## అంజన్న సేవలో కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్

మల్యాల, ప్రభాత వార్త:

కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ ఆదివారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయాన్ని సందర్శించి ఆలయంలో శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# రైతుల కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**-దళారుల నుండి మోసపోకుండా లబ్ధికు ఏర్పాట్లు**

**-గతంలో కంటే ఈసారి మెరుగుపడిన ధాన్యం ధర**

**-ఈరెల్లి ధాన్యం కేంద్రంచే రైతులు లబ్ధి పొందాలి**

**-ఉపసర్పంచ్ వంగరి అనసూర్య, సదానందం**

తాడ్వాయి, ప్రభాతవార్త :

ఏజెన్సీ ప్రాంతంలోని రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి లబ్ధి చేకూర్చే విధంగా ప్రభుత్వ లక్ష్యమని ఈ కేంద్రాలు దోహదపడతాయని ఈరెల్లి ఉపసర్పంచ్ వంగరి అనసూర్య, సదానందం అన్నారు. కాకర సంఘం నిర్వాహకులు కాటిబోయిన రమేష్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మాట్లాడుతూ .. గతంతో పోల్చుకున్నట్లయితే ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో పంట మాత్రం మెరుగుపడినట్లు తెలిపారు. వరిపంటలకు తెగుళ్ళు లేకపోవడంతో పంటల సాగులో మెరుగుదల కనిపించిందని అన్నారు. వర్షాలు కూడా రైతులకు అనుకూలంగానే కురిసాయని, దీంతో తెగ్గుళ్ళు ఆశించకుండా పంటల సాగు బాగుందని అన్నారు. రైతుల కష్టాలకు తగినట్లుగా ధాన్యంలో ఎలాంటి నష్టాలు ఏర్పడలేదన్నారు. వరి చేను కోసిన దగ్గరి నుండి ధాన్యం ఇండ్లకు చేరే వరకు ఎలాంటి లోటుపాట్లు లేవన్నారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం ధంఁను గత ఏడాది కంటే ఈ సారి ధర పెంచడం మూలంగా రైతులకు లబ్ధిచే కూరిందని అన్నారు. అందుకోసమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈరెల్లిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికే రైతు లందరూ ధాన్యం తరలించి విక్రయించాలన్నారు. అదేవిధంగా కాటాపురం, ఈరెల్లి, దామరవాయి, రంగాపురం ఏరియాలలో పంటను ఈ సారి లాభసాటిగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ కాటిబోయిన రమేష్, గ్రామపెద్ద అలెం సాంబయ్య, తొడెం లక్ష్మీ నారాయణ, విజ్జూరి వెంకన్న, కొక్కెర సాంబయ్య, సీఎం లావయ్య, కాసాని రామకృష్ణ, మోరె భిక్షపతి, బుక్కు కీవర్స్ పి.సతీష్‌బాబు పాల్గొన్నారు.



# రోడ్డు పనుల్లో నిదులు గోల్‌మాల్ ....?

**-గిరిజనులు నడిచే రోడ్డు ఇంతఘోరంగా ఉంటుందా ..**

**-దుబ్బపోసే .. నిధులు దోచిన వైనం ..?**

**-పనులను పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు**

**-ఈ రోడ్డుపై ప్రయాణిస్తుంటే కళ్ళల్లో దుమ్ము పడుతుంది**

**-ఇదేమీ రోడ్డు .. ఈవేమి పనులని ఆరోపణలు**

**-వైఎస్సార్‌టీపీ మండల ప్రెసిడెంట్ బాదె నర్సింహులు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు తుక్కూరి నాగార్జున**

తాడ్వాయి, ప్రభాతవార్త :

మారుమూల ప్రాంతంలోని గిరిజన గ్రామాలకు రోడ్డు నిర్మించి రవాణా సౌకర్యం కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్షల రూపాయలు మంజూరు చేస్తుంటే పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌లు నాణ్యత లేని పనులు చేస్తూ నిధులు గోల్‌మాల్ చేసిన ఉదాంతం ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం దామరవాయి నుండి కొత్తూరు వరకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ప్రభుత్వం ఇటీవల రూ.10లక్షలను మంజూరు చేసింది. రోడ్డు పనులు చేసిన కాంట్రాక్టర్ పనులను నాణ్యతగా చేయకుండా ప్రారంభించిన ఆనతిలోనే మరముులు పోయగా టాక్టర్‌లతో పనులు చేయకుండా వదిలివేశారు. రోడ్డుపై నీళ్ళు చల్లి దుమ్ము లేగకుండా చేయాల్సి ఉంది. కానీ పనులు చేపట్టిన ఆ వ్యక్తి దుబ్బపోసి చేతులు దులిపెను. కొద్ది రోజులకే రోడ్డుపై ఈ వాహనాలు వెళ్ళడంగా దుమ్ములేస్తుంది. పెద్ద పెద్ద వాహనాలు వెళ్తుండగా వెనుక వైపు నుండి మోటారుబైకులు, ఆటో వాహనాలు వెళ్తుండగా దుబ్బలేసి ప్రయాణికుల కళ్ళల్లో దుమ్ము పడుతుందని ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు మాత్రం పనులు చేసే సమయంలో ఏ మాత్రం పట్టించుకోలేదని, ఇదే అదునుగా భావించిన కాంట్రాక్టర్ రెండవ దఫాలో గ్రావెల్ పోయాల్సి ఉండెను. ఆ పనులు చేపట్టకుండా చేతులు దులిపారు. ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న దృశ్యాలు పట్టించుకోవడం లేదంటున్నారు. రోడ్డు పనులను మొదటి దఫాగా రావాల్సిన బిల్లులను మాత్రం తీసుకుని కాజేసారనే ఆరోప ణలు వస్తున్నాయి. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని రోడ్డు పనులు సక్రమంగా చేపించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. అంత కాకుండా ఈ రోడ్డు మీద నుండే ఈరె ల్లి, రంగాపురం, ఖమ్మం జిల్లా నుండి పలు గ్రామాల ప్రజలు నిత్యం ప్రయాణిస్తూ మంగపేటకు వెళ్తుంటారు. రోడ్డు సక్రమంగా లేకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారని వైఎస్సార్‌టీపీ మండల ప్రెసిడెంట్ బాయ నర్సింహులు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు తుక్కూరు నాగార్జునలు అన్నారు. ఇప్పటికైనా దామెరవాయి నుండి కొత్తూరు వరకు రోడ్డుపై దుమ్ము లేకుండా చేసి పనులు సక్రమంగా చేపట్టే విధంగా చూడాలన్నారు. నియోజకవర్గ వార్త పేపర్ సర్కులేషన్ ఇంచార్జ్ మరియు



## ఆదివాసీలను అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**గూడూరు, జనవరి 1, ప్రభాతవార్త**

ఏజెన్సీ గ్రామాల పరధిలోని చెరువుల్లో ఆదివాసీలు చేపలు పట్టుకోకుండా అడ్డుకుంటున్న వారిపై పోలీసు అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఈసం




సుధాకర్, పడిగె నాగేశ్వర్‌రావులు డిమాండ్ చేసారు. ఈమేరకు ఆదివారం స్థానిక పోలీసు అధికారులను కలిసి ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పరిస్థితిపై నాలుగు రోజుల క్రితం కూడా పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేదని అందుకే మరో మారు తమ వినతిని అధికారులకు తెలియజేస్తున్నామన్నారు. ఏజెన్సీ గ్రామాలలో 5వ షెడ్యూలు హక్కులకు భంగం కలగకుండా, ఆర్టికల్ 19(5), 1/59, 1/70 చట్టాలను అమలు పరస్తూ ఆదివాసీలకు రక్షణ కల్పించాలని కోరారు. చేపల చెరువుల్లో ఆదివాసీలు చేపలు పట్టుకునే స్వేచ్ఛను కలి ్పంచాలని కోరారు. ఇందుకొరకు మండల, జిల్లా ప్రభుత్వ యంత్రాంగం సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు బొల్లి సారయ్య, పూనెం ఎర్రయ్య, పూనెం యాకయ్య, బండ నారాయణ, వాసం వెంకటేశ్వర్లు, ఐలబోయిన వెంకటేశ్వర్లు, రమేష్, నాగేష్, మల్లయ్య, సునిల్ పాల్గొన్నారు.

## మల్లిఖార్జున స్వామికి సర్పంచ్ దంపతుల పూజలు

**కేసముద్రం, జనవరి 1, ప్రభాతవార్త**

నూతన సంవత్సరం సందర ్భంగా మండలంలోని దన్నసరి గ్రామ సర్పంచ్ దంపతులు ఆదివారం ఆ గ్రామ శివారులోని గుట్టపై ఆలయంలో



కొలువుదీరి ఉన్న మల్లిఖార్జునస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొన్రెడ్డి శ్రీవాణి ఆమె భర్త పిఏసిఎస్ డైరెక ్టర్ రవీందర్‌రెడ్డిలు స్వామిని దర్శించుకొని గురుస్వామి గంతి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ధనసరి గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటికన్నె సర్పంచ్ గణపురం సరితరమేష్, బ్యాంక్ మేనేజర్ రడం దిలీప్ పాల్గొన్నారు.

## క్రైస్తవ మిషనరీల కృషి అభినందనీయం

**కేసముద్రం, జనవరి 1, ప్రభాతవార్త**

అణగారిన వర్గాలకు తమ వంతు సాయమందించేందుకు క్రైస్తవ మిషనరీలు చేసు ్తన్న కృషి అభినందనీయమని మండలంలోని కాట్రపల్లి సర్పంచ్ సైదమ్మరవీందర్ కొనియాడారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఆ గ్రామంలోని బేతనియ ప్రార్థన మందిరంవారి ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టిన నూతన వస్త్రాల పంపిణి కార్యక్రమంలో సర్పంచ్ పాల్గొన్నారు. సమాజంలో అన్ని రంగాల్లో అణగారిన వర్గాలు అభివృద్ధి చెందేందుకు, వారికి విద్య, వైద్యం అందించేందుకు సాయమందించడంలో మిషనరీలు ముందుంటున్నాయన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌కు, పాస్టర్ మహేందర్‌కు క్రైస్తవ సోదరులు సనా ్మనం చేసారు. కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ ఏలియా, మాజీ సర్పంచ్ సుమలత యాకాంబరం, ఎఫ్‌ఏ సంజీవ పాల్గొన్నారు.

## గ్రీటింగ్ కార్డులతో శుభాకాంక్షలు

**కేసముద్రం, జనవరి 1, ప్రభాతవార్త**

నూతన సంవత్సరారంభాన్ని పురస్కరించుకొని ప్రతిఒక్కరు సోషల్ మీడియా వేదికగా పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకుంటుంటే కేసముద్రం



పట్టణానికి చెందిన దేశబోయిన సుధాకర్ అలియాస్ పెంటయ్య అనే వ్యక్తి ఇందుకు భిన్నంగా వ్యవహరించాడు. సోషల్‌మీడియాను ఉపయోగించకుండా పాత పద్ధతిలోనే ఇంటింటికి వెళ్లి తన మిత్రులను కిలసి గ్రీటింగ్‌కార్డులు అందజేసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపాడు. సమాజంలో డిజిటల్ వ్యవస్థ రాజ్యమేలతున్న ప్రస్తుత తరుణంలో చిన్ననాటి జ్ఞా పకాలు నెమరు వేసుకుంటూ గ్రీటింగ్ కార్డులు పంచుతు శుభాకాంక్షలు తెలపడం కొత్త అనుభూతిని ఇచ్చిందని సుధాకర్ పేర్కొన్నాడు. పాఠశాల విద్యార్థిగా ఉన్న సమయంలో స్నేహితుల ఇళ్లకు వెళ్లి గ్రీటింగ్ కార్డులు పంచుకుంటూ సరదాగా గడిపేవాళ్లమని, ఆ మధురానుభూతులు ఇప్పుడు కరవవుతున్నాయన్నారు.

## రవాణారంగ కార్మికుల సంక్షేమం పట్టని ప్రభుత్వం

**మహబూబాబాద్‌రూరల్, జనవరి 1, ప్రభాతవార్త**

స్వయం ఉపాధికొరకు రవాణారంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం గురించి పాలకులు పట్టింపులేని ధోరణిని ప్రదర్శించడం విచారకరమని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా




డారు. రవాణా రంగంలో కార్మికులుగా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్న వారి సంక్షేమం గురించి పట్టించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 3న సిఐటియు ఆధ ్వర్యంలో చేపడుతున్న రవాణా రంగ కార్మికుల సంఘర్ష యాత్రకు కార్మికులు పెద్దెత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రవణారంగ కార్మికులను ఆదుకోకపోగా వారిని రకరకాల వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. రవాణారంగ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని, ఆర్టీసిని పరిరక్షించాలని, ఆ సంస్థ కార్మికుల ఉద్యమంపై ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేసారు. సంఘర్ష యాత్ర ఈనెల 3న మహబూబాబాద్‌లో, 4న మరిపెడలో ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో ట్రాన్స్‌పోర్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు గాడిపెల్లి శ్యాం, కార్యదర్శి సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, దండి వీరన్న, ఆజాద్, రాంబాబు, యాకుబ్ పాల్గొన్నారు.

## పురుగులమందు తాగి ఆత్మహత్య

**కేసముద్రం, జనవరి 1, ప్రభాతవార్త**

మండలంలోని బేరువాడ గ్రామానికి చెందిన గుగులోతు బాల్య (45) పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్‌ఐ రమేష్‌బాబు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో భార్యతో గొడవ పడిన బాల్య శనివారం సాయంత్రం పురుగులమందు సేవించాడని, వైద్యం కోసం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందినట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతుడి భార్య హచ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.






## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను జమ్మికుంట



మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.... జమ్మికుంట పట్టణ ప్రజలు ఈ సంవత్సరం సుఖ సంతోషాలతో ఆర్థికంగా ఎదగాలని పట్టణ ప్రజలు సంతోషంగా ఉండాలని దేవున్ని కోరారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్, పంజాల అనిల్ గౌడ్, మార్కా స్వరాజ్, ప్రేమ్ కుమార్, పాత రాజేష్ పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి ఖేల్ కూద్‌లో జమ్మికుంట శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థుల ప్రతిభ

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

తేది: 01.01.2023 ఆదివారం శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం జమ్మికుంటలో జోనల్ స్థాయి (కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల, సిద్ధిపేట



జిల్లాల) ఖేల్‌కూద్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో శ్రీ సరస్వతి మందిర్ ఇంగ్లీష్ మీడియం జమ్మికుంట పాఠశాల విద్యార్థులు ప్రాథమిక విభాగంలో బాలికల కబడ్డీ జట్టు ప్రథమ, అలాగే వ్యక్తిగత స్పర్ధలలో ఆరాధ్య 400 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ లాంగ్ జంప్‌లో ద్వితీయ, శ్రీజ 200 మీటర్ల పరుగు పందెంలో తృతీయ బహుమతి పొందినట్లు పాఠశాల ప్రధానాచార్యులు గుడి కందుల సుదర్శన్ తెలిపారు. ఈ చిన్నారులను పాఠశాల సమితి సభ్యులు, ప్రబంధ కారిణి సభ్యులు ఆచార్యులు అభినందించారు.

## నేడు కొండగట్టులో భక్తులకు ఉత్తర ద్వార దర్శనం

**మల్యాల, ప్రభాత వార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో వైకుంఠ ఉత్తర ద్వారా దర్శనం కల్పిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు ఉదయం 5.30 నుండి ఉత్తర ద్వారా దర్శనానికి భక్తులకు తగిన ఏర్పాట్లును చేసినట్లు ఆయన తెలిపారు.

# రాయపర్తి మండల అభివృద్ధికి 479 కోట్ల నిధులు



**రాయపర్తి, జనవరి 1, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి సహకారంతో రాయపర్తి మండలానికి వివిధ పథకాల కింద అత్యధికంగా 497 కోట్ల నిధులు ఖర్చు చేయడం జరిగిందని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. ఆదివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణంలో నూతన సంవత్సరం సందర్భంగా సీఎం రిలీఫ్‌ఫండ్ నుండి మంజూరు అయిన సీఎంఆర్ఎస్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేసి, నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలో జరిగిన అభివృద్ధి పనులపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి సహకారంతో మండలాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానయక్, మండల రైతుబందు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, రాయపర్తి పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, జిల్లా పార్టీ నాయకులు వనజరాణి, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండి నయీమ్, మార్గం సారంగం, మండల పార్టీ సహాయ కార్యదర్శి ఝాడిశెట్టి రామరావు, రాయపర్తి సర్పంచ్ గారే నర్సయ్య, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు ఐత రామ్‌చందర్, సర్పంచ్ చిన్నల వనజ, లక్ష్మినారాయణ, మండల నాయకులు మచ్చ సత్యం, రాయపర్తి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, ప్రధాన కార్యదర్శి చందురామ్, మండల పార్టీ నాయకులు ఎండి అక్బర్, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, ఎండి మోహినోద్దిన్, ఉపేందర్, ఐత రవి తదితరులు పాల్గొన్నారు.

## సహకార బ్యాంకు ఉద్యోగులకు భద్రత

(మొదటి పేజీ తరువాయి..)

ఉమ్మడి జిల్లాలోని 97 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో సిబ్బంది వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. ప్రభుత్వం తెచ్చిన జీవోతో ప్రస్తుతం తీసుకునే వేతనం కంటే ఒక్కొక్కరికి రూ. 5-15 వేల వరకు పెరిగే అవకాశాలున్నాయి. ఇప్పటి వరకు నామమాత్రపు పేస్కేళ్లు పొందుతున్నారు. జిల్లా సహకార అధికారి నుంచి అనుమతులు లేవు. పాత జీవోను చూపిస్తూ సంఘాల ఆదాయం నుండి వేతనం తీసుకుంటున్నారు. కొన్ని సంఘాల్లో అవినీతి, అక్రమాలకు ఇది కూడా ఒక కారణంగా భావించిన సర్కారు సిబ్బందిని భాద్యులను చేయాలనే ఉద్దేశ్యంతో సహకార వ్యవస్థలో ఉద్యోగులను భాగస్వాములను చేస్తుంది. డిసిసిబి అధికారులు సహకార సంఘాల్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను సేకరిస్తున్నారు.

### పాలకవర్గాల నియామకాలు ఇక చెల్లవు...

ఇప్పటి వరకు ఏ పాలకవర్గం ఉంటే వారు స్థానికంగా సిబ్బంది కొరతను దృష్టిలో పెట్టుకుని తాత్కాలికంగా నియమించుకునే వారు. ఇప్పుడు పనిచేస్తున్న 90 శాతం మంది ఇలాగే విధుల్లో చేరారు. ఇక మీదట అవకాశం లేదు. ఈ ఆనవాయితీకి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం నూతన విధానాన్ని అమలులోకి తెచ్చింది. పాలకవర్గంతో ప్రమేయం లేకుండా ప్రత్యేక బోర్డు ద్వారా మాత్రమే సిబ్బందిని నియమిస్తారు. ఇప్పుడు చదువు, అనుభవం, అధికారిక గుర్తింపుతో పరిగణనలోకి తీసుకుంటారు.

### సీఈవోలు ఒక కార్యదర్శులుగానే పరిగణన...

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో కార్యనిర్వాహక భాద్యతలు చేసే వారికి ఇప్పటి వరకు పిఎసిఎస్ సీఈవోగా పరిగణించే వారు. కొత్త మార్గదర్శకాలతో మళ్లీ పాత పద్దతినే సంఘం కార్యదర్శిగా హోదా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయించింది. వీరిని డీసీసీబిల్లో నియమించుకునేందుకు 2 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తారు. అన్ని అర్హతలున్న వారికి మాత్రమే ప్రత్యేకంగా ఏర్పాటయ్యే బోర్డు ద్వారా నియమించుకునే అవకాశం కల్పిస్తారు. వీరికి మెయింటనెన్స్ గ్రాట్యుటీ లక్ష రూపాయల నుండి రూ.2.50 లక్షలకు పెంచారు.

### పీఎసీఎస్ చైర్మన్లకు సైతం...

సహకార సంఘాల చైర్మన్లకు కూడా గౌరవ వేతనం పెంచేందుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఆయా సంఘాల ఆర్థిక లావాదేవీలను బట్టి ఇప్పటి వరకు గౌరవ వేతనం తీసుకుంటున్నారు. 2006 నుండే ఈ పద్దతి అమలువుతుంది. అది కూడా రూ. 300 నుండి రూ. 1250 వరకు మాత్రమే తీసుకునే వెసులుబాటు ఉంది.

ఇక మీదట దీన్ని రూ. 5-15 వేల వరకు తీసుకునే అవకాశం కల్పించారు. ఏళ్ల తరబడి తమకు గౌరవ వేతనం ఇవ్వాలని చైర్మన్లు, సొసైటీ, డీసీసీబి సభల్లో తీర్మానాలు చేసి ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. తాజాగా విడుదల చేసిన జీవోతో 2023, జనవరి నుండి కొత్త గౌరవ వేతనం అందుకోనున్నారు.

ఏడాదిలో రూ. 25 కోట్లకు పైగా లావాదేవీలుంటే ఆ సంఘం చైర్మన్‌కు ప్రస్తుతం నెలకు రూ. 1250 గౌరవ వేతనం ఇస్తున్నారు. జనవరి నుండి అది రూ. 15 వేలు రానుంది. రూ. 15-25 కోట్ల లావాదేవీలు నిర్వహించే వారికి ప్రస్తుతం రూ.1000 గౌరవ వేతనం కాస్త రూ. 12500, రూ. 10-15 కోట్ల లావాదేవీలు ఉన్న వారికి రూ. 600 అందుతుండగా ఇక నుండి రూ. 10 వేలు అందనుంది. రూ. 5-10 కోట్ల వరకు వ్యాపసారం చేసే వారికి రూ. 500 ఇస్తుండగా కొత్తగా రూ.7500 పొందనున్నారు. రూ. 5 కోట్లలోపు వ్యాపారం చేసే సహకార సంఘం చైర్మన్ రూ. 300 వేతనం ఇస్తున్నారు. వారికి ఇప్పుడు రూ. 5 వేలు వస్తుంది.

## వైభవంగా అయ్యప్ప పంబా అరట్టు

### అయ్యప్ప నామ స్మరణతో మారు మ్రోగిన గోదావరి తీర ప్రాంతం
### భక్తులకు మహా అన్నదానం





**ఏటూర్‌నాగారం, జనవరి 1, ప్రభాతవార్త:**
స్థానిక అయ్యప్ప ఆయల కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం ముళ్లకట్ట బ్రిడ్జి సమీపంలోని పవిత్ర గోదావరి నదిలో ఆ హరిహర సుతుడు అయ్యప్ప స్వామికి స్వాములందరూ అంగరంగ వైభవంగా అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు రాధా కృష్ణ శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి వేధ మంత్రోశ్చరణల నడుమ పాలు, నెయ్యి , తేనె, పంచామృతాలతో మరియు గంధం, విబూధి కుంకుమ, పుష్పాలతో కన్నుల పండుగగా గోదావరి నదిలో అయ్యప్ప స్వామికి అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప నామ స్మరణతో గోదావరి తీర ప్రాంతం మారు మ్రోగింది. అనంతరం అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో దాతల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు బొలుసాని గౌరి శంకర్, గురు స్వాములు, పాపన్న గురు స్వామి, అల్లి శ్రీను గురు స్వామి, పర్వతాల లాలయ్య స్వామి, బోడ సత్యం స్వామి, దొడ్డ కృష్ణ స్వామి, అప్పని శ్రీను స్వామి, బోడా శంకర్ స్వామి, గట్టయ్య స్వామి, సాయి మాలాధారణ స్వాములు మరియు మండలంలోని అయ్యప్ప స్వాములు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కమీషనర్ కార్యాలయంలో
# నూతన సంవత్సర వేడుకలు

### వరంగల్ పోలీస్ కమీషనర్ ఏ.వి.రంగనాథ్



**వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త:**
సామాన్య ప్రజలు పోలీస్ స్టెషన్ వెళ్లితే వారి వారికి సత్వరమే న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించాలని వరంగల్ పోలీస్ కమీషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను వరంగల్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమములో వరంగల్ పోలీస్ కమీషనర్ డిసిపిలు, అదనపు డిసిపిలు, ఎసిపిలు, ఇతర పోలీస్ అధికారులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ మనం చేసే పనులను ప్రజలు గమనిస్తునే వుంటారని పోలీసులు నిర్వర్తించే విధులపై పోలీస్ శాఖకు ప్రభుత్వానికి కీర్తి ప్రతిష్టలు అధారపడి వుంటాయని అన్నారు. ఈ ఏడాది మనందరికి చాలా కీలకమని రాబోవు రోజుల్లో సాధారణ ఎన్నికలు రానున్నాయని వీటిని విజయవంతం చేయాల్సిన బాధ్యల మనందరి పై వుందని అన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ నగరాన్ని తరువాత స్దాయికి తీసుకు పోయేందుకు మన వంతు సహకారం, అందించడంతో పాటు ద్వితీయ శ్రేణి హబ్‌లుమన నగరానికి వచ్చేందుకు కావాల్సిన వాతవరణాన్ని కల్పించాల్సిన భాధ్యత మన పై ఉందని అన్నారు. నగరానికి చెందిన యువతకు ఉపాధి మార్గాలు మెరుగవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమములో డిసిపిలు అశోక్ కుమార్, వెంకటలక్ష్మి సీతారాం, అదనపు డిసిపిలు వైభవ్ గైక్వాడ్, పుష్పారెడ్డి, సంజీవ్, సురేష్ తో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పత్తి ధర పతనం

(మొదటి పేజీ తరువాయి..)

పత్తి రైతులు సంక్షోభంలో కూరుకుపోయారు. అనుకున్న ధర వస్తుందని ఇళ్లల్లో పత్తిని నిల్వ చేశారు. మంచి ధర పలకగానే మార్కెట్‌కు తరలించి లాభాలు గడించవచ్చని ఆశించిన పత్తి రైతులకు నిరాశే ఎదురైంది. ఈ ఏడాది జూన్, జూలై మాసాల్లో పత్తి సాగు చేశారు. ఎక్కువగా ఆయకట్టు లేని గ్రామాల్లో పత్తి సాగుకు శ్రీకారం చుట్టారు. చెరువులు, బోర్లు, బావుల కింద రైతులు అదునులో పత్తి సాగు చేసి వేల రూపాయలు పెట్టుబడి పెట్టారు. ఒక్కొక్క ఎకరాకు రూ. 25 - 30 వేలు పెట్టుబడితో సకాలంలో పత్తి సాగు చేశారు. జూలై, ఆగస్టు మాసాల్లో కొంత మేరకు పరిస్థితులు అనుకూలంగా ఉండడంతో దిగుబడి సాధించవచ్చని రైతులు భావించారు. సెప్టెంబర్ మాసంలో అధిక వర్షాలు రావడంతో పత్తి చెట్టు మీదనే కొంత మేరకు మురిగిపోయింది. అంతే కాకుండా పత్తి నల్లబడింది. దీంతో ఆశించిన దిగుబడి రాకపోవడంతో పెట్టిన పెట్టుబడి కూడా పూడే పరిస్థితి లేకుండా పోయింది. ఎకరానికి 8 నుండి 10 క్వింటాళ్లు దిగుబడి వస్తుందని ముందుగా రైతులు భావించారు. కేవలం ఎకరానికి ఐదు క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వచ్చింది. కొన్ని ప్రాంతాల్లో 4 క్వింటాళ్ల దిగుబడికే పరిమితమైంది. మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఒక్కసారిగా ధర పడిపోయింది. దీంతో రైతులు పాలుపోని పరిస్థితిలో ఉండిపోయారు. క్వింటాకు రూ. 10 వేలు పైచిలుకు ధర పలుకుతుందని ఆశించగా ప్రస్తుతం రూ. 7000-7500 వరకు మాత్రమే ధర ఉంది. దీంతో పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు అంటున్నారు. అందుబాటులో ఉన్న మార్కెట్‌కు పత్తిని అమ్మేందుకు తరలిస్తున్నారు. మార్కెట్ సౌకర్యం లేని రైతులు మధ్య దళారీలను ఆశ్రయించి మరింత నష్టపోతున్నారు. ఇదిలా ఉండగా పత్తి ఏరేందుకు కూలీల ఖర్చు కూడా పెరిగిపోయింది. ఒక్కొక్క కూలీకి రోజుకు రూ. 250 నుండి 300 చెల్లిస్తున్నారు. వేరే గ్రామాల నుండి కూలీలను రప్పించుకుని అదనంగా రూ. 50-100 చెల్లించి పత్తి ఏరించాల్సిన పరిస్థితి నెలకొంది.

కిలోల చొప్పున అయితే కిలోకు రూ. 15 నుండి 20 చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో కూలీల ఖర్చు కూడా అధికమై రైతుల పెట్టుబడి మరింత పెరిగింది. కౌలుకు తీసుకున్న రైతుల పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారైంది. అప్పుల ఊబిలో కూరుకుపోయామని ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం ఇళ్లల్లో నిల్వ ఉంచిన పత్తిని వచ్చిన రేటుకు రైతులు మార్కెట్‌కు తరలించి అమ్ముతున్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని పలువురు పత్తి రైతులు కోరుతున్నారు. లేని పక్షంలో అప్పుల ఊబిలో కూరుకోక తప్పదంటున్నారు.